ప్రజాశక్తి

సోమవారం 15 జులై 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

నీరు పారేదెలా..?

- ఒప్పంద దశలోనే కాల్వలు, డ్రైన్ల కనీస నిర్వహణ పనులు
- కృష్ణా తూర్పు డెల్టాలో 123 పనులకు రూ.26.27 కోట్లు
- ఎప్పటికి పనులు పూర్తవుతాయో తెలియని పరిస్థితి
- శివారు భూములకు సాగునీరందక రైతుల అవస్థలు

ప్రజాశక్తి-కృష్ణా ప్రతినిధి

నీటి తీరువా శిస్తు వసూళ్ల ద్వారా సమకూరిన నిధులు మాత్రమే డెల్టాలో కాల్వలు, డ్రైన్ల కనీస నిర్వహణకు విడుదల చేయాలనే నిబంధన రైతులకు సమస్యగా మారింది. దీంతో కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (సిఎడిఎ) నుంచి కాల్వలు, డ్రైన్ల కనీస నిర్వహణకు సకాలంలో నిధులు విడుదల కావడంలేదు. ఈ ఏడాది ఇప్పటికే కనీస నిర్వహణ పనులు ఆలస్యంగా మొదలవుతున్నాయి. తాజాగా కృష్ణా తూర్పు డెల్టాలో కాల్వలు, డ్రైన్లలో తూడు, గుర్రపుడెక్క, నాచు తొలగింపునకు సంబంధించి 123 పనులకు రూ.26.27 కోట్లు కేటాయించడంతో జలవనరుల శాఖ షార్టు టెండర్లు పూర్తి చేసింది. పనులకు వర్క్ ఆర్డర్ ఇచ్చిన కాంట్రాక్టర్లు జలవనరుల శాఖతో ఒప్పందం చేసుకోవాల్సి ఉంది. ఇవన్నీ పూర్తి చేసుకుని పనులు ప్రారంభం కావడానికి మరో పది రోజుల వరకు సమయం పడుతుంది. దీంతో పనులు ఎప్పటికి పూర్తవుతాయో తెలియని పరిస్థితి నెలకొంది. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో వర్షాలు కురవకుంటే సాగునీటికి రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తుందనే చర్చ జరుగుతోంది.

ప్రకాశం బ్యారేజీ నుంచి విడుదలైన నీరు ఏలూరు, రైవస్, పోలరాజు, క్యాంపబెల్, బంటుమిల్లి, బందరు, కెయిబి కెనాల్‌ల ద్వారా కృష్ణా జిల్లాలోని 6.79 లక్షల ఎకరాలకు, ఏలూరు జిల్లాలోని 0.58 లక్షల ఎకరాల్లో పంటల సాగుకు అందాల్సి ఉంది. మెయిన్ కెనాల్స్ 378 కిలో మీటర్లు, డిస్ట్రిబ్యూటరీస్ 2,152 కిలో మీటర్లు విస్తరించి ఉన్నాయి. శివారు ప్రాంతాల వరకు కాల్వల్లో నీరు పారడానికి తూడు, గుర్రపుడెక్క, నాచు, పూడిక తదితర అడ్డంకులను తొలగించాలి. నీటిని క్రమపద్ధతిలో వదలడానికి (మిగతా 2లో)

మూడు రోజుల పసికందు అపహరణ

- గంటల వ్యవధిలోనే ఛేదించిన మచిలీపట్నం పోలీసులు

వార్త ప్రధాన సంచికలో

మచిలీపట్నంలో ప్రజాదర్బార్

ప్రజల నుంచి వినతులు స్వీకరించిన మంత్రి కొల్లు రవీంద్ర వార్త 5లో

మంచం పట్టిన ఎ.కొండూరు

- విష జ్వరాలతో ప్రాణభయం
- 15 రోజుల్లో ముగ్గురు మృతి



ప్రజాశక్తి-ఎ.కొండూరు

ఎ.కొండూరు మండలంలో నిన్న మొన్నటివరకు మూడు గ్రామాలకు పరిమితమైన విష జ్వరాలు నేడు అన్ని గ్రామాలకు విస్తరిస్తున్నాయి. మండల కేంద్రమైన ఎ.కొండూరులో 15 రోజుల వ్యవధిలో ముగ్గురు మృతిచెందారు. ఎ.కొండూరు దళితవాడకు చెందిన సిద్ధం భారతి (33) జ్వరం వల్ల చినఅవుటపల్లిలోని పిన్నమనేని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతిచెందింది. అలాగే వెంపాటి లక్ష్మణరావు (35), ఆశ వర్కర్ తోట రాధ (40) జ్వరం బారిన పడి మృతిచెందారు. వరుస మరణాలు సంభవిస్తుండటంతో ఎ.కొండూరు వాసులు ప్రాణ భయంతో బిక్కుబిక్కుమంటున్నారు. ఎ.కొండూరులో ముగ్గురు జ్వరం వచ్చిన మూడు నుంచి నాలుగు రోజుల వ్యవధిలోనే మృతిచెందడం చూసి జ్వర పీడితులు భయాందోళనకు గురవుతున్నారు. నిన్న మొన్నటి వరకు ఎ.కొండూరు దళితవాడ, పాత కొండూరు, గోపాలపురం గ్రామ ప్రజలను పీడించిన జ్వరాలు మాధవరం వాసులను కూడా మంచం పట్టించాయి. అంతేకాక మండలంలో మిగిలిన గ్రామాల్లోనూ, గిరిజన తండాల్లోనూ జ్వర పీడితులు నానాటికీ పెరుగుతున్నారు. దోమ కాటు వల్లే తాము జ్వరాల బారిన పడుతున్నామని జ్వర పీడితులు వాపోతున్నారు. ఆర్థిక స్తోమత కలిగిన వారు తిరువూరు, మైలవరం, విజయవాడ లాంటి పట్టణాలకు వెళ్లి కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకుంటున్నారు. కూలీ పనులకు వెళ్తేనే కానీ పూట గడవని నిరుపేదలు గ్రామాల్లోని ఆర్‌ఎంపిల వద్దే వైద్యం చేయించుకుంటూ కాలం వెళ్లబుచ్చుతున్నారు. ఒంటి నొప్పులతో ప్రారంభమవుతున్న జ్వరాలు శరీరం వాపు రావడం, మోకాళ్లపై మచ్చలు, రక్త పరీక్షల్లో పేట్లెట్ కౌంట్ పడిపోవడం వంటి లక్షణాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కుటుంబంతో ఎంత మంది అంత మంది జ్వరాల బారిన పడి మంచాలకే పరిమితమవుతున్నారు. మూడు రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో దోమల ఉధృతి పెరిగిందని, (మిగతా 2లో)

సిద్ధం భారతి

తోట రాధ

లక్ష్మణరావు

ఎ.కొండూరులో అత్యధిక వర్షపాతం

ప్రజాశక్తి-విజయవాడ: గత రెండు రోజుల నుంచి ఎన్‌టిఆర్ జిల్లాలో వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. ఆదివారం ఎన్‌టిఆర్ జిల్లాలో 17.54 సగటు వర్షపాతం నమోదై 350.8 మిల్లీమీటర్లు వర్షం కురిసింది. అత్యధికంగా ఎ.కొండూరు మండలంలో 54.4 మి.మీ వర్షపాతం నమోదు కాగా అత్యల్పంగా ఇబ్రహీంపట్నంలో 5.2 మి.మీ వర్షం కురిసింది. మండలాల వారీగా విసన్నపేట 45.4, తిరువూరు 40.6, గంపలగూడెం 36.0, వత్సవాయి 24.6, రెడ్డిగూడెం 16.4, పెనుగంచిప్రోలు 15.8, కంచికచర్ల 14.8, వీర్లుపాడు 13.2, జి కొండూరు 11.8, జగ్గయ్యపేట 11.2, చందర్లపాడు 9.2, నందిగామ 8.6, మైలవరం 8.6, విజయవాడ సెంట్రల్ మండలం 7.2, విజయవాడ వెస్ట్ 7.2, ఈస్ట్ మండలం 7.0, విజయవాడ రూరల్ మండలం 6.8, విజయవాడ దక్షిణమండలం 6.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు జిల్లా రెవెన్యూ అధికారులు తెలిపారు.

అడవుల అభివృద్ధికి నిధులు, సిబ్బంది కొరత

- కోర్టుల్లో 27 పెండింగ్ కేసులు
- 4 వేల హెక్టార్లలో అటవీ భూమి ఆక్రమణ
- ఫీజుల రూపంలో రూ.2.5 కోట్ల వరకు రాబడి
- ఎన్‌టిఆర్ జిల్లా డిఎఫ్ఒ అప్పన్న

ప్రజాశక్తి-విజయవాడ

ఎన్‌టిఆర్ జిల్లాలో అడవుల సంరక్షణ, అభివృద్ధికి చర్యలు చేపట్టినట్లు ఎన్‌టిఆర్ జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ (డిఎఫ్ఒ) ఎవిఎస్‌ఆర్‌కె అప్పన్న తెలిపారు. నూతన ప్రభుత్వంలో డిప్యూటీ సిఎం కె.పవన్‌కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖతో అటవీ శాఖ బాధ్యతలు చూస్తున్న క్రమంలో ఇప్పటికే ఆయన పలు అంశాలపై ఉన్నతాధికారులతో చర్చించారన్నారు. ప్రధానంగా కొన్నేళ్ల నుంచి నిధుల సమస్య వెంటాడుతుందని, సిబ్బంది కొరత ఇబ్బందిగా ఉందని తెలిపారు. జిల్లాలో అటవీ శాఖకు ఎదురవుతున్న సవాళ్ల, అడవుల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యల గురించి డిఎఫ్ఒ అప్పన్న 'ప్రజాశక్తి'కి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

ప్రశ్న: అటవీ శాఖ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలేంటి?

మానవ జీవనానికి, పర్యావరణ పరిరక్షణకు, అడవులకు అవినాభావ సంబంధం ఉంది. వర్షాలు కురవాలన్నా, వాతావరణ కాలుష్యం నివారించాలన్నా, సమాజ ప్రగతికి చెట్లు ఎంతో అవసరం. అడవుల సంరక్షణ, వాటి విస్తరణ, అభివృద్ధి జరగాలంటే సహజంగానే నిధులు కావాలి. ఎన్‌టిఆర్ జిల్లాలో అటవీ శాఖ నిధుల కొరతను ఎదుర్కొంటుంది. వీటితో పాటు తగినంత సిబ్బంది లేరు. పెండింగ్ బిల్లులు కూడా దీర్ఘకాలంగా చెల్లింపులు ఆగిపోయాయి. వీటిని పరిష్కరించుకోగల్గితే కొంత వరకు జిల్లాలో అడవులను అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉంది.

ప్రశ్న: నూతన ప్రభుత్వంలో ఎంత మంది సిబ్బంది భర్తీ చేయనున్నారు?

స్టేట్ రీ-ఆర్గనైజేషన్ యాక్ట్ 2013లో భాగంగా ఎన్‌టిఆర్ జిల్లాకు (మిగతా 2లో)

అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి : సిపి

ప్రజాశక్తి-విజయవాడ: అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు కట్టదిట్టమైన చర్యలు తీసుకోవాలని నగర పోలీసు కమిషనర్ ఎస్‌వి రాజశేఖర్‌బాబు పోలీసు అధికారులను ఆదేశించారు. స్థానిక పోలీసు కమిషనరేట్ కార్యాలయంలోని సిటీ స్పెషల్ బ్రాంచ్, పాస్ పోర్ట్స్ వింగ్, సిటీ క్రైమ్ రికార్డు బ్యూరో, సైబర్ సెల్, ఐటి కోర్ వింగ్, ఫింగర్ ప్రింట్ యూనిట్, పరిపాలనా విభాగాలను పరిశీలించిన పోలీసు కమిషనర్ అధికారుల నుండి వివరాలను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ స్పెషల్ బ్రాంచ్ వారితో అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా పెంచి వాటి పూర్తిస్థాయి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతేగాక రౌడీ షీటర్లు, చెడు నడత కలిగిన వ్యక్తుల కదలికలపై ఎప్పటికప్పుడు ముందస్తు సమాచారం సేకరించి అధికారులకు తెలియజేయాలన్నారు. పాస్ పోర్ట్ తీసుకొనుటకు పెట్టిన ఆర్జీలను త్వరితగతిన విచారించి ఎక్కడా ఎటువంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలన్నారు. సిటి క్రైమ్ రికార్డు బ్యూరో సిబ్బందితో అన్ని పోలీస్ స్టేషన్ల నుండి ఖచ్చితమైన క్రైమ్ రికార్డులను, ముఖ్యమైన కేసుల దర్యాప్తులు ఏ దశలో ఉన్నాయో వాటి వివరాలను ఎప్పటికప్పుడు సేకరించడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ట్రాఫిక్ పరంగా బందర్ రోడ్డు, ఏలూరు రోడ్డు, బెంజిసర్కిల్, రామవరప్పాడు, నిడమానూరు, గూడవల్లిలలో ఇరుకైన రద్దీ ప్రాంతాలను పరిశీలించి ప్రజలు, ప్రముఖుల రాకపోకలలో ఎటువంటి అంతారాయం లేకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిసిపి కె.చక్రవర్తి, ఎస్‌బి ఎసిపిలు ప్రసాద్, బి.పార్థసారథి పాల్గొన్నారు.

ఇద్దరు శానిటరీ ఇన్‌స్పెక్టర్ల అంతర్గత బదిలీలు

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ నగరపాలక సంస్థలోని ఇద్దరు శానిటరీ ఇన్‌స్పెక్టర్లను ఇన్‌ఛార్జి కమిషనర్, అదనపు కమిషనర్ (జనరల్) డాక్టర్ ఎ.మహేష్ శనివారం బదిలీ చేశారు. వీరితో పాటు శానిటరీ సూపర్‌వైజర్ ఆర్.ఓబేశ్వరరావును కూడా బదిలీ చేశారు. నగరపాలక సంస్థ వెహికల్ డిపో ఇన్‌ఛార్జిగా విధులు నిర్వహిస్తున్న శానిటరీ సూపర్‌వైజర్ ఓబేశ్వరరావును గతంలో పని చేసిన సర్కిల్-1కు బదిలీ చేశారు. అలాగే 43వ డివిజన్ శానిటరీ ఇనిస్పెక్టర్ బి.యోగేంద్రకుమార్‌ను గతంలో పని చేసిన 37వ డివిజన్‌తో పాటు వెహికల్ డిపో ఇన్‌ఛార్జి బాధ్యతలను అప్పగించారు. ఇప్పటి వరకు 37వ డివిజన్ శానిటరీ ఇనిస్పెక్టర్‌గా పని చేసిన ఎన్.జానకీరామ్‌ను 43వ డివిజన్‌కు బదిలీ చేస్తూ మహేష్ ఉత్తర్వులు విడుదల చేశారు.

కృష్ణలంక సిఐపై సిపి ఆగ్రహం

ప్రజాశక్తి-విజయవాడ: పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు ఆదివారం రాత్రి సమయంలో సౌత్ డివిజన్ పరిధిలోని కృష్ణలంక పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణలంక ఇన్స్పెక్టర్ అకుల మురళీకృష్ణను కంప్యూటర్ సిస్టంలో ఉన్న సి.సి.టి.ఎన్.ఎస్. ఓపెన్ చేసి ఎస్.హెచ్.ఓ.రోల్ గురించి లాగిన్ అవ్వమని చెప్పగా, అతను ఓపెన్ చెయ్యలేకపోయారు. ఇన్వెస్టిగేషన్ ట్రాకర్‌లో క్రైమ్ ఎగెనెస్ట్ ఉమెన్‌కు సంబంధించిన వివరాలు సి.పి చూపించమనగా సిఐ అతను చూపించలేకపోయాడు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు సి.సి.కెమెరాల వివరాలను, వాటి సామర్థ్యం, వాటిని ఉపయోగించే విధానం, తన గదిలో అమర్చిన వాటి పనితీరు గురించి చెప్పలేకపోవడంతో, పోలీస్ కమిషనర్ తదుపరి ఆదేశాలు వచ్చేవరకు హెడ్ క్వాటర్స్‌లో రిపోర్ట్ చేయమని సిఐ ఆకుల మురళీకృష్ణకు ఆదేశాలిచ్చారు.

పారిశుధ్య నిర్వహణలో అలసత్వం వద్దు

ఇన్‌ఛార్జి కమిషనర్ మహేష్

ప్రజాశక్తి-విజయవాడ: పారిశుధ్య నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని ఇన్‌ఛార్జి కమిషనర్, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డాక్టర్ ఎ మహేష్ అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆయన నగరంలోని పలు ప్రాంతాలను పర్యటించి, లోతట్టు ప్రాంతాల్లో నిలబడిపోయిన నీరు, అధ్వాన్నంగా తయారయిన శానిటేషన్, డ్రైనేజి దుస్థితి తదితర అంశాలను పరిశీలించి, అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. తన పర్యటనలో భాగంగా సర్కిల్ 3 పరిధిలోని 16 డివిజన్ పోలీస్ కాలనీ రిటైనింగ్ వాల్ ఏరియా, సర్కిల్ 2 పరిధిలోని 33వ డివిజన్ సత్యనారాయణపురం, సర్కిల్ వన్ పరిధిలో ఉన్న నిజాంగేట్, ఓల్డ్ సిటీ ఏరియా, కృష్ణవేణి హోల్‌సేల్ క్లాత్ మార్కెట్ ఏరియా, పంజాసెంటర్, వన్‌టౌన్ ప్రాంతాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా సర్కిల్ త్రీ పరిధిలోని 16వ డివిజన్ పోలీస్ కాలనీ రోడ్డు చివరన రిటైనింగ్ వాల్ సమీపంలో నిండి ఉన్న వర్షపు నీటి నిల్వలను తక్షణమే పరిశుభ్రపరచడమే కాకుండా నీటి నిల్వ ఉండకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.తదుపరి 33 వ డివిజన్ సత్యనారాయణపురం, ఆంధ్రరత్న మున్సిపల్ పార్క్ ప్రాంతంలో పరిశుద్ధ నిర్వహణ సరిగ్గా లేకపోవడం గమనించి ఆ ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని మందలించి తక్షణమే శుభ్రపరచాలని ఆదేశాలు ఇచ్చారు. ఎప్పుడు వర్షం పడిన 33వ డివిజన్లో కుక్కల కారణాలు అధికారుల ద్వారా తెలుసుకోవడమే కాకుండా ఆ సమస్య లేకుండా శాశ్వత పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. సర్కిల్-1 పరిధిలో ఉన్న ప్రాంతాలన్నిటిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రోడ్ల పైన నిల్వ ఉన్న వర్షపు నీరు ఔట్ ఫాల్ డ్రైనలలో ఎటువంటి ఆటంకం లేకుండా వెళ్లిపోయేటట్టు అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తుండాలని అన్నారు.తను పర్యటించిన ప్రాంతాలలో పలుచోట్ల డంపర్ బిన్‌లోని వ్యర్థాలను తీయకపోవటం గమనించి అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లను తమ తమ ఫీల్డ్ స్టాఫ్‌కు వెంటనే ఆదేశాలిచ్చి ఎక్కడ వ్యర్థాలు లేకుండా, వ్యర్థల సేకరణ ఖచ్చితంగా జరిగేటట్టు పర్యవేక్షించాలని ఆదేశాలించారు. మరోవైపు పారిశుధ్య నిర్వహణ కూడా పక్కగా జరగాలని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వటమే కాకుండా విధుల్లో అలసత్వం నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

సిపికి కలెక్టర్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి-విజయవాడ

ఎన్టీఆర్ జిల్లా నూతన పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్‌బాబును ఆదివారం నగరంలోని ఆయన కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డా.జి.సృజన మర్యాదపూర్వకంగా కలిశారు. మొక్కను బహూకరించి శుభాకాంక్షలు తెలిపారు.

నేడు ప్రజా ఫిర్యాదులు స్వీకరణ

ప్రజాశక్తి-విజయవాడ: కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి. సృజన ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన, జోనల్ కార్యాలయాల్లో ప్రజా వినతులు స్వీకరించనున్నట్లు ఇన్‌ఛార్జి కమిషనర్, అదనపు కమిషనర్ (జనరల్) డాక్టర్ ఎ.మహేష్ తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

అడవుల అభివృద్ధికి నిధులు, సిబ్బంది కొరత

వివిధ క్యాడర్స్‌లోని 22 మంది అదనపు సిబ్బంది మంజూరు అయినట్లు, వీరందరినీ త్వరలో భర్తీ చేసే అవకాశం ఉన్నట్లు ఉన్నత స్థాయి అధికారులు చెబుతున్నారు.

ప్రశ్న: జిల్లాలో అటవీ ప్రాంతం విస్తీర్ణం ఎంత?

జాగ్రఫికల్ ఏరియాను బట్టి, ప్రభుత్వం లెక్కల ఆధారంగా 39,762.45 హెక్టార్ల పరిధిలో అటవీ ప్రాంతం విస్తరించి ఉంది. దీనిలో నాలుగు వేల హెక్టార్స్ పరిధిలో ఆక్రమణలకు గురైనట్లు తెలుస్తుంది. 2014 నుంచి ల్యాండ్ ఇష్యూస్ ఉన్నాయి. గత 30-40 ఏళ్ల నాటి ఆక్రమణల సమస్య కూడా ఉన్నాయి. వీటికి సంబంధించి డిపార్టుమెంట్‌పరంగా 27 కేసులకు సంబంధించి కౌంటర్ ఫైల్ చేయడం జరిగింది. ఇదే క్రమంలో 48.88 హెక్టార్లు భూమి పోలవరం కెనాల్స్ కింద ప్రభుత్వం స్వీకరించడం, దీనికి సంబంధించి ప్రత్యామ్నాయంగా మరొక చోట ప్రభుత్వం భూమిని ఎలాట్ చేయడం జరిగింది.

ప్రశ్న: ప్రతి ఏటా ప్లాంటేషన్ ఎంత విస్తీర్ణంలో జరుగుతుంది?

నిధుల లభ్యత ఆధారంగా పది హెక్టార్ల పరిధిలో ప్లాంటేషన్ ఉంటుంది. దీనికనుగుణంగా నర్సరీలను పెంచడం జరుగుతుంది. 20 నుంచి 30 హెక్టార్ల పరిధిలో మెయిన్‌టెనెన్స్ ఉంటుంది.

ప్రశ్న: జిల్లాలో అటవీ వన సంరక్షణా సమితులు ఎన్ని ఉంటాయి?

జిల్లా వ్యాప్తంగా వన సంరక్షణా సమితులు 80 ఉన్నాయి. వీటిల్లో నిధుల సమస్యతో కేవలం పది మాత్రమే యాక్టివ్‌లో ఉండగా, మరో 70 ఇన్‌యాక్టివ్‌లో ఉన్నాయి.

ప్రశ్న: వీఎస్ఎస్‌ల పని ఎలా ఉంటుంది?

క్షేత్ర స్థాయిలో అడవుల సంరక్షణ, వాటిని విస్తరణ, అభివృద్ధి చేయడం వీఎస్ఎస్‌ల ఆధీనంలోనే జరుగుతుంటాయి. మరొక వైపు అటవీ సమీప గ్రామాల ప్రజలకు ఎంప్లాయ్‌మెంట్ జనరేట్ ఉంటుంది. క్షేత్రస్థాయిలో వీటి ప్రాధాన్యత ఎంతో ఉంటుంది. అటవీ ప్రాంతంలో మొక్కల పెంపకం, భూసంరక్షణ, అడవుల సంరక్షణ, వాటి అభివృద్ధికి ఏడాదికి సుమారు రూ.40 లక్షల వరకు బడ్జెట్ అవసరం ఉంది.

ప్రశ్న: ప్రతి ఏటా అటవీ శాఖకు వచ్చే రాబడి ఎంత?

ప్రతి ఏటా రూ.2 నుంచి 2.5 కోట్ల వరకు రాబడి ఉంటుంది. నిబంధనలకు విరుద్ధంగా అక్రమ కలప రవాణా, పర్మిట్ ఛార్జీలు, పట్టా భూముల్లో టేకు, ఇతర విలువైన మొక్కల పెంపకానికి అనుమతి ఫీజులు ద్వారా రాబడి ఉంటుంది. అలాగే సిమెంట్ ఫ్యాక్టరీలు మెట్రిక్ టన్నుకు రూ.పది, కంకరు, గ్రావెల్‌కు సంబంధించి, సీపేజ్, కాంపౌండ్ ఫీజులు తదితర రూపాల్లో రాబడి జమ అవుతుంటుంది. కొత్తూరు-తాడేపల్లి ఏరియాల్లో గ్రావెల్, అలాగే జగ్గయ్యపేట ఏరియాల్లో మెటల్ ద్వారా ఫీజుల రూపంలో రాబడి వస్తుంటుంది.

నీరు పారేదెలా..?

అవసరమైన లాకుల షట్టర్లు మరమ్మతులు చేయాలి. దీనికి వేసవి సీజన్ అనుకూలంగా ఉంటుంది. అయితే గత కొన్నేళ్లుగా కాల్వలకు నీటిని విడుదల చేసిన తర్వాతే హడావుడిగా పనులు చేపడుతున్నారు. శివారు ప్రాంతాల భూములకు సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఒకింత అధిక వర్షాలు కురిస్తే డ్రైన్లలో నీరు ప్రవహించకపోవడంతో పొలాలు ముంపునకు గురవుతున్నాయి.

బడ్జెట్లో కేటాయిస్తేనే సకాలంలో పనులు

నీటి తీరువా శిస్తు ద్వారా సమకూరిన నిధులను మాత్రమే సిఎడిఎ కాల్వల నిర్వహణకు విడుదల చేయాలనే నిబంధన ఉంది. వరికి ఎకరాకు రూ.200 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. రబీ వరి, మినుము నూర్పిళ్లు మార్చి నెలాఖరకు పూర్తవుతున్నాయి. రైతు భరోసా కేంద్రాల (ఆర్‌బికె)ల ద్వారా అమ్మిన ధాన్యం నగదు నెలల తరబడి రైతుల ఖాతాల్లో జమవ్వడం లేదు. గతంలో గ్రామస్థాయిలో విఆర్‌ఒలు నీటి తీరువాను రైతుల నుంచి వసూలు చేసేవారు. అయితే రెండేళ్లుగా ఆన్‌లైన్ ప్రక్రియలో చెల్లించాల్సి వస్తోంది. ఆన్‌లైన్ డెటాలో కొందరు రైతుల శిస్తు ఎక్కువ మొత్తం చూపడం, మరికొందరు రైతుల డేటా కనిపించకపోవడం వంటి సమస్యలతో శిస్తు వసూళ్లు సకాలంలో జరగడం లేదు. దీన్ని కారణంగా చూపుతూ సిఎడిఎ కాల్వలు, డ్రైన్లకు నిధుల విడుదలలో జాప్యం చేస్తోంది. సకాలంలో డెల్టాలోని కాల్వలు, డ్రైన్ల మరమ్మతులు జరగడం లేదు. ఈ క్రమంలో సమస్య పరిష్కారానికి రాష్ట్ర బడ్జెట్లోనే కాల్వలు, డ్రైన్లకు నిధులు విడుదల చేసి సకాలంలో పనులు నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు, నిపుణులు కోరుతున్నారు.

మంచం పట్టిన ఎ.కొండూరు

నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని బాధితులు వాపోతున్నారు. ఇళ్ల బయట మురుగునీరు ఎక్కడికక్కడే నిలిచి దోమలు వృద్ధి చెందుతున్నాయని, దోమల నివారణకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలు జ్వరాల బారిన పడి బాధపడుతున్నా స్థానిక వైద్య అధికారులు పట్టించుకోవడంలేదని జ్వర పీడితుల నుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి. జ్వరాల బారిన పడి మృతిచెందిన ముగ్గురూ ఎ.కొండూరు వాసులేనని, ప్రభుత్వాసుపత్రి స్థానికంగా ఉన్నా వైద్య సిబ్బందికి మృతుల కుటుంబాల ఆర్తనాదాలు వినిపించడం లేదా అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా వైద్యాధికారులు స్పందించి ఎ.కొండూరు మండలంలోని జ్వర పీడిత గ్రామాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రజలు కోరుతున్నారు.

IN THE COURT OF THE HON'BLE IVTH ADDL JUDGE (FAMILU COURT) AT: SANGAREDDY, SANGAREDDY DIST.

AS.No. 132 OF 2018

Between:

Smt. P. Anawathi @ Anitha and others.

...Appellants.

AND

Smt. P. Laxmamma and others.

...Respondents.

NOTICE

To Smt K. Punnamma W/o K.V.Chowdary, Aged about: 60 yrs, occ: Household, R/o H.No.18-237, English Palem, Machilipatnam, Krishna Dist.

...Respondent No.12

Take notice that, my clients P. Anavathi @ Anitha, B. Vidyavathi and P. Jyothi filed an Appeal no. 132 of 2018 before the above Hon'ble court against you and others. That the Hon'ble court ordered for publication for your appearance in the above case and said case is posted on 19-07-2024 at 10.30 AM for your appearance before the said court. If you fails to appear on the said date the matter will be decided on merits.

//BY ORDER OF THE COURT//

P. VISHNUVARDHAN REDDY

Advocate, Sangareddy.

Dist court premises Sangareddy, Sangareddy dist.Cell: 9704965889

నేడు కలెక్టరేట్‌లో 'మీ కోసం'

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలను కోరారు.

ఉద్యోగుల సమస్యలపై నేడు ప్రత్యేక గ్రీవెన్స్

కష్ణా జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగులు రెగ్యులర్, ఔట్సోర్సింగ్, ఒప్పంద పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల సమస్యలపై ఈనెల 15వ తేది సోమవారం సాయంత్రం 4.30 గంటలకు కలెక్టరేట్ లోని మీటింగ్ హాల్లో గ్రీవెన్స్ డే నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు వారి పరిధిలోని ఉద్యోగులకు ఈ విషయం తెలియజేయాలని కలెక్టర్ సూచించారు.కావున ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.



మంత్రి కొల్లు రవీంద్రకు వినతిపత్రం అందిస్తున్న ఉపాధ్యాయులు

పాత పెన్షన్ ఇవ్వాలని వినతి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరుతూ డిఎస్సీ-2003 ఉపాధ్యాయులు ఆదివారం మంత్రి కొల్లు రవీంద్ర నిర్వహించిన ప్రజా దర్బార్‌లో పలువురు ఉపాధ్యాయులు అర్జీ ఇచ్చారు.కేంద్ర ప్రభుత్వం 2020వ సంవత్సరంలో ఇచ్చిన మెమో 57 ను రాష్ట్రంలో అమలు చేయాల్సి ఉందని టీచర్లు తెలిపారు.కేంద్ర మెమో 57 ప్రకారం సిపిఎస్ జీ.ఓలు అమలులోకి రాకముందు విడుదలైన నోటిఫికేషన్ల ద్వారా రిక్రూట్ కాబడిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ ఇవ్వాల్సి ఉన్నప్పటికీ,గత ప్రభుత్వం పట్టించుకోలేదని ప్రస్తుత ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని వారు మంత్రిని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో తమ్ము నాగరాజు,మహిపాల్ బి.వి.మల్లి ఖార్జున రావు, ఎ.సుధాకర్,తమ్మన సుశీల,పెదసింగు లతాపద్మజ అసద్, అబ్బాస్ ,నాగేశ్వర రావు ఇస్మాయిల్, ఉపాధ్యాయులు ఉన్నారు.

వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు కృషి : కొల్లు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : వక్ఫ్ బోర్డ్ ఆస్తులను కాపాడటానికి రాష్ట్ర ప్రభుత్వం కత నిశ్చయంతో ఉందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఆబ్కారి శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని రాజుపేట లో ఉన్న బిస్మిల్లా ఖాన్ షాదీఖానాలో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మొహరం పండుగ సందర్భంగా 123 మంది ఆస్థానాల ముజావర్లకు ఒక్కొక్కరికి 5000 రూపాయలు చొప్పున బ్యాంకు చెక్కులను మంత్రి మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముస్లింలందరూ ఐకమత్యంగా మెలగాలని, వారికి ప్రభుత్వపరంగా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానన్నారు. మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ .మచిలీపట్నంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం 1.10 కోట్ల రూపా యలు మంజూరు చేయించి వచ్చే 2, 3 సంవత్సరాల్లో పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి షమీ ఉన్నిసా, స్థానిక నాయకులు బండి రామకష్ణ, రాష్ట్ర వక్ఫ్ బోర్డు మాజీ డైరెక్టర్ అల్తాఫ్ హుస్సేన్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



బ్యాంకు చెక్కులను అందజేస్తున్న మంత్రి కొల్లు, ఎంపి బాలశౌరి

జవాన్ కుటుంబాన్ని ఆదుకుంటాం : ఎంపి

ప్రజాశక్తి-పెడన : ఇటీవల దేశ సేవలో అసువులు బాసిన భారత జవాన్ సాథర బోయిన నాగరాజు కుటుంబాన్ని పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, శాసనసభ్యుడు కాగిత కృష్ణప్రసాద్‌లు ఆదివారం పరామర్శించారు. మండల పరిధిలోని చేవేంద్ర శివారు ఉప్పరగూడెంలోని అమరజీవి జవాన్ నాగరాజు ఇంటి వద్ద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ బాదిత కుటుంబానికి అండగా ఉంటామని బాలశౌరి హామీ ఇచ్చారు. భారత ప్రభుత్వం నుండి అందవలసిన ఆర్థిక సహాయాన్ని త్వరితగతులు అందించి నాగరాజు బాధ్యత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని బాలశౌరి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బందరు జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకష్ణ, మండల టిడిపిపార్టీ అధ్యక్షుడు శలపాటి ప్రసాద్, కార్యదర్శి సీరం ప్రసాద్, జడ్పీ సభ్యుడు అర్జ నగేష్, పెడన జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పంచకర్ల సురేష్ పాల్గొన్నారు.

జవాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

దమ్ము చక్రాలతో రోడ్లు ధ్వంసం

ప్రజాశక్తి-పెడన : మండల పరిధిలోని కూడూరు, నందిగామ, పెనుమల్లి గ్రామాల్లోని ఆర్ అండ్ బి రోడ్డుపై దమ్ము చక్రాలతో ట్రాక్టర్లు స్వారీ చేస్తున్నాయి. ఫలితంగా కోట్ల రూపాయలతో నిర్మించిన రోడ్లు పాడైపోతున్నాయి. వీటిపై పరిరక్షించాల్సిన అధికారులు, పాలకులు పట్టించుకోకపోవడం ఇందుకు కారణంగా తెలుస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

రెండేళ్లకే రహదారికి గుంతలు

- భారీ వాహనాలతో గోతులమయం

ప్రజాశక్తి- గన్నవరం : భారీ లోడు లారీల దెబ్బకు గన్నవరం నుండి ఉంగుటూరు వెళ్లే తారు రోడ్డు పాడైపోతోంది. రోడ్డంతా కంగి పోతోంది. గోతులు పడి ప్రమాదకరంగా మారింది. కోట్ల రూపాయలు వదా అవుతున్నాయని ప్రజలు చెబుతున్నారు. ద్విచక్ర వాహన చోదకులు ప్రమాదాల భారిన పడుతున్నారు. పోలీసులు ఈ రోడ్డుపై భా రీ వాహనాలు నిషేధించడమైందని, అతిక్రమిస్తే రూ.1000 జరిమానా అని బోర్డు పెట్టారు. అయితే భారీ లోడు లారీలు వెళ్లడం మాత్రం ఆగలేదు. పోలీసుల ఆదేశాలు మేం లెక్క చేయాలా? అనుకుంటున్నారు లారీ యజమానులు. తారు రోడ్డంతా పాడైపోయి గోతులు పడుతుంది. ఇలాగై తే ఈరోడ్డుపై ప్రయాణం చా లా కష్టమని అంటున్నారు. రెండేళ్ల క్రితం కోట్ల రూపాయలతో ఈరోడ్డు పోశారు. గన్నవరం నుండి ఉంగుటూరు వరకు కొత్తగా తారు రోడ్డు వేశారు. అయితే గుడివాడకు మట్టి, గ్రావెల్‌తో భారీ లోడు లారీలు వెళ్లడంతో రోడ్డంతా కుంగిపోయింది. మధ్యలో దిబ్బలు పెరగడంతో వాటికి తగిలి ద్విచక్రవాహనాలు పడు తున్నాయి. లారీలు తాకిడికి రోడ్డు లేచిపోయి గోతులు పడింది. వర్షాలకు గోతులు పెద్దవిగా మారి ప్రాణాం తకంగా తయారయ్యాయి. రాత్రిళ్లు వాహన చోదకులు గోతుల్లో పడి ఆసుపత్రి పాలవుతున్నారు. కోట్లతో నిర్మించిన రోడ్డు పనికి రాకుండా పోయిందని జనాలు చెబుతున్నారు. రోడ్డంతా దెబ్బతిన్న తర్వాత పోలీసులతో కలిసి భారీ లోడు లారీ లు నిషేధమని బోర్డులు పెట్టడం చూసి జనాలు విస్తుపోతున్నారు. పోలీసులు బోర్డులు పెట్టినా పట్టించుకో కుండాభారీ లోడుతో లారీలు వెళ్తూనే ఉన్నాయి. లారీ 40 టన్నుల నుండి 50 టన్నులు లోడుతో ఈరోడ్డుపై వెళ్తున్నాయి. దీంతో రోడ్డంతా కుంగిపోతుందని చెప్పారు. దావాజిగూడెం వంతెన దిగువున రోడ్డంతా ధ్వంసమైంది. దీనికి తోడు దమ్ము ట్రాక్టర్లు వెళ్లడంతో రోడ్డు తెగి ముక్కలవు తోంది. అధికారులు పట్టించుకోకుంటే తారు రోడ్డు దేనికి పనికి రాకుండా పోతుందని చెబుతున్నారు.

కల్తీ పెట్రోల్‌తో వాహనదారుల ఇబ్బందులు

ప్రజాశక్తి-గుడివాడరూరల్: మల్లాయపాలెం పంచాయతీ పరిధి ముదినేపల్లి రోడ్డులో షా గులాంబ్ చంద్ జీవావత్ అండ్ కో పెట్రోలు బంక్‌లో కల్తీ పేట్రోల్ విక్రయం కలకలం రేపింది. శనివారం సాయంత్రం కొందరు తమ వాహనాలకు పెట్రోల్ కొట్టించుకోగా కొద్దిదూరం వెళ్లగానే వాహనాలు ఆగిపోయాయి. దీంతో వాహనదారులు బంకు వద్దకు వాహనాలు నడిపించుకుని వచ్చి సిబ్బంది వద్ద పెట్రోలు తెరచి చూపించారు. కంపెనీ ప్రతినిధి తమ తప్పేమిలేదని పెట్రోల్‌తో పాటు ఇథనాల్ కలిసిపోవడంతో వాహనాలు ఆగిపోతున్నాయని తెలిపారు. వెనక్కి వచ్చిన వాహనదారులకు మరలా పవర్ పేట్రోల్ కొట్టి పంపారు. కల్తీ పేట్రోలు విక్రయాల వల్ల వాహనదారుల తీవ్రంగా నష్టపోతున్నారు. గుడివాడ నియోజక వర్గంలో అన్ని పేట్రోలు బంకుల్లో తనిఖీలు చేసి ఆక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

మాట్లాడుతున్న ఆర్‌సిపి రెడ్డి

కల్తీ పెట్రోల్‌పై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-గుడివాడ : బంటుమిల్లి రోడ్డులో హెచ్‌పిసిఎల్ కంపెనీ పెట్రోల్ బంకులో కల్తీ పెట్రోల్ వస్తుందని వాహనదారులు ఆందోళన చెందుతున్నారని తక్షణమే అధికారులు చర్యలు తీసుకోవాలని సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్ సి పి రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక సుందరయ్య భవనంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్ సి పి రెడ్డి మాట్లాడుతూ పెట్రోల్ కల్తీ గురించి వెళ్లి పెట్రోల్ బంకు సిబ్బందిని అడిగితే సాంకేతిక లోపం ఉంది అని పొంతనలేని సమాధానం చెబుతున్నారన్నారు. ఈ విషయంపై అధికారులు పట్టించుకోలేదని వినియోగదారులు ఆందోళన చెందుతున్న పరిస్థితి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యులు రేపాని కొండ, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబసభ్యులకు పరామర్శ

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండల పరిధిలోని పాపవినాశనం గ్రామానికి చెందిన మండల తెలుగు యువత మాజీ అధ్యక్షులు దోనేపూడి శివ రత్నాకర్ ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆదివారం ఉదయం శివ రత్నాకర్ స్వగృహంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు కుంపటి చిట్టిబాబు, తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), కాట్రగడ్డ శ్రీనివాస చక్రవర్తి, మునిపల్లి బుజ్జీ, దొనేపుడి ప్రభాకర్, సుంకర వెంకటేశ్వరరావు, వీరయ్య చౌదరీ తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ ఉపయోగాలపై అవగాహన

ప్రజాశక్తి-చల్లపల్లి : ప్రతిఒక్కరూ హెల్మెట్లను ధరించి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని చల్లపల్లి ఎస్సై చినబాబు వాహనదారులను కోరారు. కృష్ణాజిల్లా ఎస్పీ చల్లపల్లి సీఐ నాగప్రసాద్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమంలో భాగంగా చల్లపల్లి పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ సెంటర్‌లో వాహనదారులతో అవగాహన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ చిన్నబాబు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు ప్రయాణంలో హెల్మెట్ వాడడం వలన కలుగు ఉపయోగాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ప్రయాణం చేసే సమయంలో హెల్మెట్ వాడటం వలన ప్రమాదాల నుండి బయట పడతారని వివరించారు. హెల్మెట్ ధరించడం వలన రోడ్డు ప్రమాదాలలో అనేకమంది ఎలాంటి ప్రాణపాయం లేకుండా బయటపడిన విషయాలను గుర్తు చేశారు. కావున వాహనదారులు హెల్మెట్ ధరించి పోలీసులకు సహకరించాలని కోరారు.

హారాన్ని దుర్గగుడి ఇఓ రామారావుకు అందజేస్తున్న దాత కుటుంబ సభ్యులు

దుర్గమ్మకు బంగారు హారం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మకు గుంటూరుకు చెందిన ఎస్.హనుమాన్, ఎన్‌విఆర్‌ఎల్ జ్యోతి, కుటుంబసభ్యులు శ్రీ అమ్మవారికి అలంకరణ నిమిత్తం కానుకగా 71 గ్రాముల బరువు గల బంగారు లక్ష్మీ కాసుల హారాన్ని ఆదివారం ఆలయ కార్యనిర్వాహనాధికారి కె.ఎస్.రామారావును కలిసి అందజేశారు. ఆలయ అధికారులు దాత కుటుంబానికి దర్శనం కల్పించగా, వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ ఇఒ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

ఆషాడం సారె కార్యక్లమంలో పాల్గొన్న ఎంఎల్‌ఎ సౌమ్య

ఆషాడం సారె

ప్రజాశక్తి - కంచికచర్ల :

కంచికచర్ల పెద్ద బజార్‌లో గల వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో, స్థానిక ఆర్య వైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో ఆదివారం ఆషాఢ సారె సమర్పణ కార్యక్రమం నిర్వహించారు. వందలాదిగా మహిళలు మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ కన్యకాపరమేశ్వరి ఆలయానికి సంబరంగా కాలినడకన తరలివెళ్లారు. తమ వెంట తెచ్చిన పూలు, పండ్లు, సారె, గాజులు వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి సమర్పించారు. స్థానిక శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య మహిళలతో పాల్గొని సారె సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళలు, ఎన్డీఏ కూటమి నాయకులు కోగంటి బాబు, అన్నదాత కృష్ణ, జూలూరు విశ్వనాథం. పమిడిమర్రి పవన్, గుండా దుర్గారావు పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో...

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని తిరుమలగిరి గ్రామంలో ఆషాడ మాసం సారే శ్రీ గోవింద నామ ప్రచార సేవా సంఘం ఆధ్వర్యంలో తిరుమలగిరి వెంకటేశ్వర స్వామి సమేత పద్మావతి అమ్మవారికి ఆషాడమాసం సారె సమర్పించారు. తిరుమలగిరి రామాలయం దగ్గర నుండి ఊరేగింపుగా బయలుదేరి సారె సమర్పించారు. వెంకటేశ్వర స్వామి దేవస్థానం సహాయంతో కార్యక్రమం నిర్వహించారు. కోదాడ రోడ్డులో శాంతి నగర్‌లోని పుట్ట బజార్‌లో వేంచేసియున్న శ్రీ కలకత్తా కాళీ మాత శివ దుర్గా భవాని అమ్మవారి ఆలయానికి మహిళలు సారె ఆదివారం సమర్పించారు. ఆలయం అర్చకులు టి.వి.భరద్వాజ శర్మ అమ్మవారికి పంచామృతాభిషేకం నిర్వహించారు. ఆలయం ధర్మకర్త కలుగూరి భాగ్యమ్మ, కసుకుర్తి రాజేష్, సజన, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ్‌ను కలిసిన డిపో అధికారులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట :

నూజివీడు డిపో నుండి బదిలీపై వచ్చిన జగ్గయ్యపేట డిపో అసిస్టెంట్ మేనేజర్ ఎం.రజిని ఎంఎల్‌ఎ శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్యను ఆదివారం కలిశారు. ఆమె వెంట డిపోలోని సూపర్వైజర్లు ఎస్‌కె ఆర్ పాషా, బి. వాణి, డ్రైవర్ పి.శ్రీనివాసరావు ఉన్నారు.

సమస్యల పరిష్కారమే ముస్లిం ఐక్య వేదిక ధ్యేయం

రాష్ట్ర అధ్యక్షులు జాఫర్ అలీ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ముస్లింల సమస్యల పరిష్కారమే ముస్లీం ఐక్య వేదిక ధ్యేయమని రాష్ట్ర అధ్యక్షులు జాఫర్ అలీ తెలిపారు. విజయవాడ గొల్లపూడి అట్కిన్‌సన్ స్కూల్ సమీపంలో గల ఆర్ ఫంక్షన్ హాల్‌లో ముస్లిం ఐక్య వేదిక రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం జరిగింది. ముస్లీం ఐక్య వేదిక నగర అధ్యక్షులు రహీమ్ ఖాన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు జాఫర్ అలీ మాట్లాడుతూ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ముస్లిం సామజికవర్గ చైతన్యం, భవిష్యత్ కార్యాచరణ, సభ్యత్వాలు, వంటి అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు.ముస్లిం ఐక్య వేదిక అధికార ప్రతినిధి ఖలీల్ సయ్యద్, రాష్ట్ర సమన్వయకర్త అహ్మద్ చందన్ మాట్లాడుతూ ముస్లిం సమాజం గడిచిన 70 ఏళ్ల నుండి వెనుకబాటుతనంలో ఉందని అందుకు ప్రధానంగా విద్యలో వెనుకబాటు తనమే కారణమని అన్నారు. ముస్లింల విద్యకు, వారి సంక్షేమం కోసం నూతన ప్రభుత్వం కషి చేయాలని కోరారు. గతంలో ఉన్న జస్టిస్ రంగనాథ్ మిశ్రా కమిటీ, జస్టిస్ సచ్చార్ కమిటీ సూచించిన అంశాలను నెరవేర్చాలని, వక్ఫ్ బోర్డు ఆస్తులను పరిరక్షించాలని నూతన ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ఇస్లామిక్ బ్యాంకుతో పాటు రాజధాని ప్రాంతంలో ఇస్లామిక్ యూనివర్సిటీని కూడా ఏర్పాటు చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ నూర్, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్ మరియు రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ముస్లిం ఐక్య వేదిక నాయకులు

నివాళులర్పిస్తున్న ఉమా, తదితరులు

అన్నె మృతికి నివాళి

ప్రజాశక్తి - భవానీపురం : విజయవాడ రూరల్ మండలం గొల్లపూడికి చెందిన టిడిపి నాయకులు అన్నె రామకృష్ణ (రాము) మృతి విచారకరమని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. ఆదివారం ఉదయం గుండెపోటుతో రామకృష్ణ (51) మృతి చెందారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. గొల్లపూడి టిడిపి కార్యాలయంలో అన్నె రాము చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నాలుగు దశాబ్దాలుగా పార్టీకి అంకిత భావంతో పనిచేయడమే కాకుండా తనకున్న విషయ పరిజ్ఞానం దేశ విదేశాల్లో ఉన్న స్నేహితులతో పంచుకొని ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం చేసేవాడన్నారు. రాష్ట్ర పార్టీ నాయకులు రాజశేఖర్, సురేష్ (టీడీఎల్పీ) అన్నె చిత్ర పటానికి నివాళులర్పించారు. సోమవారం అంత్యక్రియలు నిర్వహించను న్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

బోనాలు సమర్పణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి ఆషాడ మాసం సందర్భగా శ్రీ కనకదుర్గ అమ్మవారికి ప్రతి సంవత్సరంలా (గత 15 సంవత్సరాలుగా) ఈ ఏడాది కూడా తెలంగాణా రాష్ట్రం, హైదరాబాద్ భాగ్యనగర్ శ్రీ మహంకాళీ జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ అధ్యక్షులు గాజుల అంజయ్య, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో దుర్గమ్మకు బంగారు బోనాలు సమర్పించారు. ఆదివారం శ్రీ అమ్మవారికి బంగారు భోనం సమర్పించేందుకు శ్రీ మహంకాళీ జాతర బోనాల కమిటీ విచ్చేయగా బ్రాహ్మణ వీధిలోని జమ్మిదొడ్డి వద్ద ఆలయ కార్యనిర్వహణాధికారి కె.ఎస్.రామారావు స్వాగతం పలికారు. అనంతరం బ్రాహ్మణ వీధిలోని జమ్మిదొడ్డిలో దేవతామూర్తుల వద్ద వీరు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి దంపతులు, తెలంగాణా బోనాల మహంకాళి ఉమ్మడి ఆలయాల కమిటీ వారు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం తెలంగాణా బోనాల మహంకాళి ఉమ్మడి ఆలయాల కమిటీ వారు జమ్మిదొడ్డి నుంచి పోతురాజుల విన్యాసాలు, వివిధ కళాకారుల వేషధారణలు, నృత్యాలు, కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలతో సుమారు వెయ్యి మందికిపైగా ఊరేగింపుగా బయలుదేరి రథం సెంటరు, ఘాట్ రోడ్డు మీదుగా ఆలయానికి కాలినడకన చేరుకోగా ఆలయ ఇఒ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం తెలంగాణ బొనాల మహంకాళి ఉమ్మడి ఆలయాల కమిటీ సభ్యులు శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శనం చేసుకొని, పూజలు నిర్వహించి అమ్మవారికి బంగారు భోనం సమర్పించారు. అనంతరం ఆలయ వేదపండితులు వీరికి వేదాశీర్వచనం చేయగా కార్యనిర్వాహణాధికారి వీరికి అమ్మవారి శేషవస్త్రాలు, ప్రసాదం, చిత్రపటం అందజేశారు. ఆలయ ఆవరణలోని రావి చెట్టు వద్ద ఉన్న దేవతామూర్తులకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ శ్రీ మహంకాళీ జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ అధ్యక్షులు, సభ్యులు, ఆలయ వైదిక సిబ్బంది, సహాయ కార్యనిర్వహణాధికారులు పర్యవేక్షకులు, అధికారులు పాల్గొన్నారు.

ఊరేగింపుగా వస్తున్న మహంకాళీ దేవాలయం కమిటీ సభ్యులు

ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు

జగ్గయ్యపేట: మండలంలోని వేదాద్రి గ్రామంలో గల శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శనివారం రాత్రి ఆలయం లోపల భాగంలో నక్షత్ర హారతి, ఆలయ ప్రాంగణంలో భక్తులు మొక్కుబడి గరుడసేవ కార్యక్రమాలు ఆలయ అర్చకులు వేదాంతం యోగానందా చార్యులు వారి ఆధ్వర్యంలో సేవా కార్యక్ర మాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు మురళీధరా చార్యులు, వేణు మాధవా చార్యులు పాల్గొన్నారు. యాత్రికులు తీర్థప్రసాదాలు అందుకున్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న దేవాదాయ శాఖ కమిషనర్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి శ్రీ కనకదుర్గ అమ్మవారి దర్శనార్థం రాష్ట్ర దేవాదాయ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, కమిషనర్ ఎస్.సత్యనారాయణ ఆదివారం ఆలయానికి విచ్చేశారు. వీరికి ఆలయ ఇఒ కె.ఎస్.రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, అమ్మవారి దర్శనం కల్పించారు. అమ్మవారి దర్శనానంతరం వీరికి వేదపండితులు, అర్చకులు వేదాశీర్వచనం చేయగా, ఇఒ శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు.

ఆదివారం ఒక్కరోజే దుర్గమ్మ ఆదాయం రూ. 51 లక్షలు

ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవాలయానికి విశేషంగా పెద్ద సంఖ్యలో విచ్చేస్తున్న యాత్రికులు, భక్తుల రాక నేపథ్యంలో ఆదివారం ఒక్కరోజే అమ్మవారి ఆదాయం రూ.51,16,548లు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కె.ఎస్.రామారావు తెలిపారు. ఆషాడ మాసం, అమ్మవారి సారె సమర్పణకు రాష్ట్రంలోని పలు ప్రాంతాలు, పలు సంఘాలకు చెందిన మహిళలు వస్తుండటం, ఆదివారం తెల్లవారుజాము నుండి రాత్రి 7 గంటల సమయం వరకూ ఒక్కరోజు దేవాలయానికి రూ.51 లక్షలు సమకూరింది. దర్శనం టికెట్ల ద్వారా – రూ.26,14,000లు, రూ.500 టికెట్ల (3063) ద్వారా రూ.15,31,500లు, రూ.300 టికెట్ల (1597) విక్రయం ద్వారా రూ.4,79,100, రూ.100 టికెట్ల (6053) అమ్మకం ద్వారా రూ.6,05,300ల, కేశఖండన టికెట్ల – 2611 మంది, విరాళాల ద్వారా రూ.9,32,753లు ఆదాయం సమకూరినట్లు ఆలయ ఇఒ రామారావు తెలిపారు.

కొండ ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలి

- సిపిఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు విజ్ఞప్తి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రెండు రోజులుగా కుసుస్తున్న భారీ వర్షాలకు పశ్చిమ నియోజకవర్గంలోని కొండ ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని విఎంసి అధికారులకు సిపిఎం ఫ్లోర్‌లీడర్, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు విజ్ఞప్తి చేశారు. వర్షాల నేపథ్యంలో ఆదివారం 50వ డివిజన్ కార్పొరేటర్ బోయ సత్తిబాబు కొండ ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాల కారణంగా కొండ ప్రాంతాల్లో బలహీనంగా ఉన్న రిటైనింగ్ వాల్స్, ఇబ్బందికరంగా ఉన్న చెట్లు, కొండరాళ్లు పడే ప్రమాదం ఉందన్నారు. ప్రజలకు వారి నివాసాలకు ఇబ్బందికరంగా ఉన్నవి వెంటనే కార్పొరేషన్ అధికారులు, రెవెన్యూ అధికారులు పరిశీలించి ముందస్తుగా ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా అలేటివారి వీధీ కొండ ప్రాంతంలో చెట్లు విద్యుత్ తీగలపై పడటం వల్ల వెంటనే స్థానిక ప్రజలు కార్పొరేటర్ సత్యబాబు దష్టికి తీసుకువెళ్లగా విద్యుత్ ఏఈకి తెలియజేశారు. విద్యుత్ సరఫరా నిలిపివేసి ఎటువంటి ప్రమాదం లేకుండా నివారించినట్లు సత్యబాబు ఈ సందర్భంగా తెలిపారు. అలాగే కొన్నిచోట్ల రిటైనింగ్ వాళ్ళు బలహీనంగా ఉండి ఇబ్బందికరంగా ఉన్నాయని, కొన్నిచోట్ల చెట్టు కొమ్మలు విద్యుత్ వైర్లపై కొమ్ములు పడి నష్టం కలిగే ప్రమాదం ఉన్నవి. కావున నగరంలో ఉన్న 16 డివిజన్ల కొండ ప్రాంతాలను అధికారులు పర్యటించి తగిన రక్షణ చర్యలు చేపట్టాలని ఇన్‌చార్జ్ మున్సిపల్ కమిషనర్‌కి ఈ సందర్భంగా సత్యబాబు విజ్ఞప్తి చేశారు.

కొండ ప్రాంతంలో కార్పొరేటర్ సత్యబాబు పరిశీలన

నీళ్లు రావు...సాగు సాగదు

● ఆయిల్ ఇంజన్లతో పంటలకు నీరు ● రైతులకు అదనపు ఖర్చుల మోత

ప్రజాశక్తి-గన్నవరం : పంట కాల్వలకు నీరు ఎక్కడు.. సాగు చకచకా సాగదు.. ఆయిల్ ఇంజన్లతో సాగు తప్పదు.. ఇదీ గన్నవరం మండలంలోని డెల్టా గ్రామాల్లో రైతుల పరిస్థితి. ఏలూరు కాలువకు పూర్తి స్థాయిలో నీరు పుల్ గా విడుదల చేయలేదు. తక్కువ స్థాయిలో నీరు ప్రవహిస్తుంది. గుర్రపు డెక్క నీటి ప్రవాహాన్ని అడుకుంటోంది. దానిని తొలగిం చడానికి అధికారులు ముందుకు రావడం లేదు. ఈపరిస్థితుల్లో సబ్ ఛానళ్లకు తగినంత నీరు వెళ్లడం లేదు. ఇక పంట కాల్వలకు నీరు ఎక్కడం లేదు. వరినారు దొరకడం లేదు. దీంతో సాగు ఆలస్యమవుతోంది. నెల రోజులపాటు ఆలస్యంగా నాట్లు వేస్తే పంట చేతికి వచ్చే సమయంలో తుపాన్ల భారిన పడతామని రైతు లు ఆందోళన చెందుతున్నారు. ఎన్ని ఇబ్బందులున్నా అదిగమించి నాట్లు వేయడానికి కదులుతున్నారు. మండలంలోని అల్లాపురం, బుద్ధవరం, దావాజిగూడెం, బూతిమిల్లిపాడు, అజ్జంపూడి, కేసరపల్లి, సావరగూ డెం, జక్కులనెక్కలం గ్రామాల్లో ఏడు వేల ఎకరాల్లో వరి సాగవుతోంది. ఏలూరు కాలువకు పూర్తి స్థాయిలో నీరు విడుదల చేయలేదు. కష్టాకు పోలవరం నీరు చేతుందని, మరో వారం రోజుల తర్వాత కాలువకు పూర్తి స్థాయిలో నీరు వదులుతామని అధికారులు చెబుతున్నారు.

ఆయిల్ ఇంజన్లతో నీరు ఎత్తిపోత...

ప్రస్తుతం పొలాల్లో నాట్లు పడాలంటే నీటిని ఆయిల్ ఇంజన్లలో తోడించాల్సి వస్తుంది. ఎకరానికి నీరు తో దాలంటే ఖర్చులు తడిసిమోపెడవుతున్నాయని రైతులు చెప్పారు. దావాజిగూడెం, బుద్ధవరం, అల్లాపురం ఏ రియాల్లో ఇంజన్లు పెట్టి నీరు తోడుతున్నారు. ఆతర్వాత నాట్లువేస్తున్నారు. ఆయిల్ ఇంజన్ అద్దెకు, డీజిల్ కలిపి రూ.1500 అవుతుందని రైతులు చెప్పారు. ఎకరం పొలానికి నీరు పెట్టాలంటే రూ.3 వేలు దాకా ఖర్చు అవుతుందని కౌలు రైతు సాంబయ్య తెలిపారు. అంత ఖర్చయినా తప్పక సాగు చేస్తున్నామని చెబుతు న్నారు. ఇంకా ఆలస్యమైతే పంట చేతికొచ్చే సమయానికి తుఫాన్ల భారిన పడాల్సి ఉంటుందని రైతు గొంది నరేంద్ర చెప్పారు. ఈసారి వర్షాలు పూర్తిగా పడకపోవడంతో ఆదిలోనే అవస్థలు పడుతున్నామని పేర్కొన్నా రు. కాల్వకు పూర్తి నీరు వదలకపోవడం వల్ల నీటి ఖర్చు ఎకరానికి రూ.3 వేలు అవుతుందని చెప్పారు. రూపాయి ఖర్చు లేకుండా పెట్టుకోవాల్సి నీటి కోసం వేలాది రూపాయలు పెట్టాల్సి రావడంతో బాధ పడు తున్నారు. నాలుగు నుండి పది ఎకరాలు కౌలుకు చేస్తున్న రైతులు ఆర్థిక బాధలు వర్ణాతీతంగా ఉంటున్నా రు.ఆదిలోనే ఖర్చులు పెరగడంతో అప్పుల కోసం పరుగులు తీస్తున్నారు. పంట కాల్వలకు పూర్తి గా నీరు ఎక్కేలా నీరు విడుదల చేయాలని కోరుతున్నారు.

నారు కొరతతో అవస్థలు

డెల్టా గ్రామాల్లో నారు కొరత అధికంగా ఉంది. వర్షాలు తగినంత పడకపోవడంతో రైతులు చాలా మంది నార్లు పోయలేదు. బయట కొనుగోలు చేసి వేద్దామని అనుకున్నారు. అందరూ ఒకేసారి పనులు చేపట్టడం తో నారు కొరత ఏర్పడి రైతులు అవస్థలు పడుతున్నారు. ఎకరానికి సరిపడా నారు కొనాలంటే రూ.3 వేల నుండి రూ.3,500 ఖర్చవుతోంది. నారు పీకినందుకు, పొలానికి చేర్చినందుకు రూ.2,300 అవు అవుతుంది. నాట్లు వేసినందుకు రూ.3 వేల నుండి రూ.3,500 వరకు తీసుకుంటున్నారు. పొలంలో రసాయన ఎరువులకు మరో రూ.3 వేలు అవుతుంది. ఆదిలో దుక్కులకు రూ.వెయ్యి, దమ్ముకు వెయ్యి ఖర్చు పెడుతున్నారు. సాగు నీటికి రూ.3 వేలు అయ్యింది. అంటే ఎకరంలో నాట్లు పూర్తయ్యే సరికి రూ.18 వేల దాకా పెట్టుబ అవుతుందని రైతులు చెబుతున్నారు. అన్నీ సక్రమంగా ఉంటే ఎకరానికి నాట్లు అయ్యే సరికి ఖర్చు రూ.10 వేలు అయ్యేదని చెప్పారు. ఈసారి ఆలస్యం కావడంతో

ఆయిల్ ఇంజన్‌తో నీరు పెడుతున్న దృశ్యం

పాటు నీటి, నారు ఖర్చులు పెరిగాయనికౌలుదారు రాము తెలిపారు. ప్రభుత్వం రుణాలు ఇవ్వకపోవడంతో అప్పులు చేసి సాగు చేస్తున్నారని వివరించారు.

కష్టాల్లో కౌలుదారులు

కౌలుదారులు కష్టాల్లో ఉన్నారు. వ్యవసాయం చేసే నాటికి డబ్బులు చేతిలో ఉండాలి. ప్రభుత్వం రుణ గుర్తింపు కార్డులు అందరికీ ఇవ్వలేదు. బ్యాంకర్లు రుణాలు ఇవ్వడం లేదు. సాగు చేయాలంటే డబ్బులు కావాలి. అందుకోసం అప్పులు చేస్తున్నారు. బ్యాంకుల చుట్టూ తిరిగినా ఉపయోగం ఉండటం లేదంటున్నారు. ప్ర భుత్వం అందరికీ రుణసదుపాయం కల్పిస్తామని చెప్పింది. ఆచరణలో అది జరక్కపోవడం తో కౌలు రైతుల ఏ అప్పుల సేద్యం చేపడుతున్నారు. మండలంలో నూటికి 75 శాతం భూములు కౌలుదార్ల చేతుల్లోనే ఉన్నాయి. వారే సాగు చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రుణాలు ఇప్పిస్తే బాగుంటుందని భావిస్తున్నారు.

ఎంఎల్ఎ కాగిత కృష్ణప్రసాద్‌కు వినతిపత్రం అందిస్తున్న రైతు సంఘం నాయకులు

నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వినతి

ప్రజాశక్తి-బంటుమిల్లి : భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని కోరుతూ రైతు సంఘం నాయకులు పెడన ఎంఎల్ఎ కాగిత కృష్ణప్రసాద్‌కు వినతిపత్రం ఆదివారం అందించారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ 2020 సంవత్సరం ఏప్రిల్ నెలాఖరుల కురిసిన భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయగా బంటుమిల్లి సబ్ ట్రెజరీ జమ అయ్యాయని చెప్పారు. అనంతరం వ్యవసాయ శాఖ అధికారులు రైతుల వద్ద నుంచి ఎక్నిటెన్స్‌లు తీసుకున్నారు తప్ప పరిహార నిధులు నేటికీ రైతు ఖాతాలో జమ చేయలేదని, రైతుల దాదాపు నాలుగు సంవత్సరాలుగా పరిహారం కోసం ఎదురు చూస్తున్నారన్నారు. కావునా రైతులకు మంజూరైన నిధులను రైతుల ఖాతాల్లో జమ అయ్యే విధంగా చూడాలని ఎంఎల్ఎను కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం కృష్ణా జిల్లా కార్యదర్శి గొరిశెట్టి నాగేశ్వరావు, మలిశెట్టి శివరాం ప్రసాద్, సజ్జానం జనార్ధన్‌రావు, పట్టపు ఏసుబాబు, లంకదాసు అజయ్ ఘోష్, గొరిశెట్టి మారియ్య, వెంకన్న శ్యాము పాల్గొన్నారు.

కొండాలమ్మను దర్శించుకున్న యాత్రికులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారిని యాత్రికులు అధిక సంఖ్యలో ఆదివారం దర్శించుకున్నారు. సుమారు 20 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని అమ్మవారికి పాల పొంగళ్ళు సమర్పించి వారి మొక్కుబడులు తీర్చుకున్నారు. అమ్మవారి దేవస్థానానికి విచ్చేసిన యాత్రలకు ఏ విధమైన అసౌకర్యములు కలగకుండా దేవస్థాన కార్యనిర్వహణాధికారి కానూరు సురేష్ బాబు ఏర్పాట్లు పరిశీలించారు.

పట్టిసీమ నీరు విడుదల

ప్రజాశక్తి మోపిదేవి : ఇరిగేషన్ రంగాన్ని వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఆదివారం మోపిదేవి వార్పు వద్దకు కేఈబీ ప్రధాన పంట కాలువ ద్వారా వచ్చిన పట్టిసీమ నీటిని పులిగడ్డ ఆక్విడెక్టు ద్వారా దివిసీమకు విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ విచ్చేసి పట్టిసీమ నీటికి ప్రత్యేక పూజలు చేసి దివిసీమకు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణా డెల్టాలో చిట్టచివరి ప్రాంతమైన అవనిగడ్డ నియోజకవర్గానికి చేరిన పట్టిసీమ నీటితో ముందుగా గ్రామాల్లో తాగునీటి చెరువులు నింపి, అనంతరం వ్యవసాయానికి అందిస్తామన్నారు. కాలువల లాకుల అభివృద్ధికి ప్రతిపాదనలు తయారు చేయించి వచ్చే ఏడాదికి పటిష్టమైన ఇరిగేషన్ వ్యవస్థ ద్వారా రైతులకు సాగునీరు అందిస్తామన్నారు. ముందుగా సర్ ఆర్థర్ కాటన్ దొర విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం (హనుమాన్‌జంక్షన్) :** ఏలూరు కాలవ ద్వారా గోదావరి జలాలు ఆదివారం వీరవల్లి చేరుకున్నాయి. వీరవల్లి వద్ద నీటికి రైతులు జలహారతి ఇచ్చి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో రైతు నాయకులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, సాగునీటి వినియోగదారుల సంఘాల మాజీ అధ్యక్షులు ఆత్కూరి కొండలరావు, మొవ్వా వెంకటేశ్వరరావు, వీరవల్లి, రంగన్నగూడెం ఎం.పి.టి.సి సభ్యులు అమతపల్లి సూర్యనారాయణ, పుసులూరు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

మచిలీపట్నంలో ప్రజాదర్బార్

● ప్రజల నుంచి వినతులు స్వీకరించిన మంత్రి కొల్లు

ప్రజాశక్తి-కలక్టరేట్(కృష్ణా) : మచిలీ పట్నానికి మహర్దశ రాబోతుందని రాష్ట్ర గనులు, ఆబ్కారి శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మంత్రివర్యులు ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఒకవైపున జోరుగా వర్షం కురుస్తున్న మరోవైపు అర్జీలు ఇచ్చేందుకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మచిలీ పట్నానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో 58 కోట్ల రూపాయల వ్యయంతో అమత్ పథకాన్ని అమలు చేయనున్నా మన్నారు. అలాగే బీపీసీఎల్ ఆయిల్ రిఫైనరీ 60 నుంచి 70 వేల కోట్ల రూపాయల వ్యయంతో నెలకొల్పడం జరుగుతుందని, ఇందుకోసం బిపిసిఎల్ ప్రతినిధులు ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి సుముఖతను వ్యక్తం చేశారన్నారు. రాబోయే 2, 3 సంవత్సరాల్లో పెద్ద ఎత్తున మౌలిక వసతులు కల్పనకు, పరిశ్రమలు నెలకొల్పుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, తద్వారా అనేక ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. .మచిలీపట్నంలో ప్రధా నంగా డ్రైనేజీ సమస్యను అధిగమించేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తున్నామన్నారు. టిడ్కో ఇళ్లకు సంబంధించి అర్జీలు వస్తున్నాయని, ఈ విషయమే రాష్ట్రస్థాయిలో త్వరలో ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట స్థానిక జన సేన నాయకులు బండి రామకృష్ణ పాల్గొన్నారు.

పాఠశాల ప్రాంగణం బురదమయం

● విద్యార్థుల తీవ్ర ఇబ్బందులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండల కేంద్రమైన గుడ్లవల్లేరు ప్రాథమిక ఉన్నత పాఠశాల 1ప్రాంగణంలో మురికి నీరు, బురద పేరుకుపోవడంతో విద్యార్థులు స్కూల్‌కి వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు చెప్తున్నారు. 1వ తరగతి నుండి 8వ తరగతి వరకు ఈ పాఠశాలలో 140 మంది విద్యార్థినీ విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. పాఠశాల ముందు వర్షం కారణంగా మురికి నీరు నిలువ వుండి బురద పేరుకు పోయింది. దీని కారణంగా విద్యార్థినీ విద్యార్థులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. ఇతర వ్యాధులు కూడా సంభవించిన అవకాశం ఉంది. 1 వ తరగతి నుండి 5వ తరగతి వరకు నిర్వహించే పాఠశాలలో గత రెండేళ్ల నుంచి 6,7,8వ తరగతి వరకు ఉన్నతాధికారుల ఆదేశాలతో తరగతులు పొడిగించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పాఠశాల ప్రాంగణాన్ని

అభివృద్ధి చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు కోరుతున్నారు.

తాడంకిలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-పమిడిముక్కల : విజయవాడ సెంటిని హాస్పటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని పమిడిముక్కల మండలం తాడంకి గ్రామంలో ఆదివారం నిర్వహించారు. గ్రామ డాక్టర్ కాగిత కృష్ణచంద్ వైద్య బందం 200 మంది పైగా రోగులను పరిశీలించి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అనారోగ్యం బారినపడకుండా వ్యాయామ ఆహార నియమాలు పాటించాలని ఈ సందర్భంగా డాక్టర్ కాగిత కృష్ణచంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంపాన ధనలక్ష్మి, ఎంపీటీసీ కూచిపూడి లక్ష్మి, ఏనుగు మస్తాన్‌రావు, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టరు

పచ్చిరొట్టతో అధిక దిగుబడులు

రైతులకు అందుబాటులో విత్తనాలు, వేస్ట్ కంపోస్ట్

మండల పరిధిలోని కొప్పల్లి లో ఏపుగా ఎదిగిన జీలుగ

ప్రజాశక్తి - పెడన

గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలు కారణంగా పచ్చిరొట్ట విత్తనాలు రోజురోజుకు ఎదుగుతున్నాయి. సహజంగా 40 నుంచి 50 రోజులపాటు జీలుగ, జనుము ఐదు నుంచి ఆరు అడుగులు ఎత్తు ఎదిగేందుకు సమయం పడుతుంది. నల్లరేగడి, బుసక, చౌడు భూముల్లో వీటిని ఎక్కువగా చల్లుతారు. అయితే ప్రస్తుతం వర్షాలు అనుకూలంగా ఉండటంతో కేవలం 30 నుంచి 40 రోజుల వ్యవధిలోనే ఎదిగి రైతులకు భూ సారవంతాన్ని పెంచేందుకు వీలవుతున్నాయి. దీనికి తోడు వేస్ట్ కంపోస్ట్ ద్రావణం మండల వ్యవసాయ కార్యాలయం, బహిరంగ మార్కెట్లలో కూడా అతి తక్కువ ధరకే అందడంతో రైతులకు మరింత మేలు జరగనుంది. మండల పరిధిలోని 7000 హెక్టార్లకు పైగా వ్యవసాయం సాగు చేస్తున్నారు అయితే వీటిల్లోని 540 మంది రైతులకు జనుము ఎనిమిది క్వింటాల 40 కేజీలు, ఫిలి మిసర 30 క్వింటాళ్లు, జీలగ విత్తనాలు 130 క్వింటాళ్లకు పైగా ప్రభుత్వం సబ్సిడీతో సరఫరా చేసింది. చెన్నూరు, ఉరివి, గాయం పాడు, కొప్పల్లి, కమలాపురం గ్రామాల్లో ఇప్పటికే పచ్చిరొట్ట విత్తనాలుగా జీలుగ, ఫిలిమేశర, జనుము విత్తనాలు వేసి నెలరోజులు దాటింది. దీంతో వాటిని ట్రాక్టర్లతో దమ్ము చేసి నాట్లు కూడా వేస్తున్నారు. అంతేకాకుండా కాకర్లమూడి, మడక, బల్లిపర్రు, తూర్పు తెలుగు పాలెం గ్రామాల్లో కూడా జీలుగ విత్తనాలను గత ఏడాది కంటే పది శాతం రైతులు ఎక్కువగా వీటిని చల్లారు. ఇప్పటికే అవి ఐదు నుంచి ఆరడుగులు ఎత్తుకు ఎదిగాయి. మరో వారం పది రోజుల్లో ఆయా ప్రాంతాల్లో కూడా వరి నాట్లు ప్రారంభించనున్నారు. ఈ దశలో వీటిని దమ్ము చేసే ముందు వేస్ట్ కంపోస్ట్ 100 ఎంల్ మందు ఎకరానికి రెండు సార్లు చొప్పున పిచికారి చేయాలి. ముందుగా రెండు రోజుల్లో దమ్ము చేసే దశలో ఒకసారి దమ్ము చేసిన తర్వాత రెండోసారి ఈ వేస్ట్ కంపోస్ట్ ను స్ప్రే చేయడం వలన ఈ పచ్చరొట్ట త్వరగా కుళ్ళిపోతుంది. దీనివలన భూమి సారవంతంగా మారి అధిక దిగుబడులు అందించేందుకు దోహదపడుతుంది. అంతేకాకుండా ఎరువులు, పురుగు మందుల వాడకం గణనీయంగా తగ్గిపోతుంది. రైతుకు తక్కువ పెట్టుబడితో సేంద్రియ వ్యవసాయం చేసేందుకు లాభసాటిగా ఉంటుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. కేవలం వరి సాగుకే కాకుండా రెండవ పంటగా వేసే ఆరుతడి పంటలైన మినుము, వేరుశనగ, పెసర వంటి వాటికి కూడా ఈ పచ్చరొట్ట కుళ్ళి బలాన్ని చేకూరుస్తుంది. అందువలన అధిక దిగుబడులు పొందవచ్చు అని సంబంధిత వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు.

వేస్ట్ కంపోస్ట్ రైతులకు అందుబాటులోనే ఉంది

జీ.వి.. శ్రీనివాసరావు మండల వ్యవసాయ అధికారి

రైతులకు మినుము, జీలుగ, పెసలు, జనుము, దమ్ము చేసే మందు వేస్ట్ కంపోస్ట్ మందు అందుబాటులోనే ఉన్నాయి. కావలసిన రైతులు బహిరంగ మార్కెట్లలోను అలాగే మండల వ్యవసాయ కార్యాలయంలోని అందుబాటులో ఉన్నాయని చెప్పారు. వీటిని మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

యుటిఎఫ్ సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం :

మండలంలోని నాగులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ మండల శాఖ సభ్యత్వ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పటపంచల భవాని మాట్లాడుతూ జిఒ 117 ప్రభావం ప్రాథమిక పాఠశాల మీద ఎక్కువగా ఉందని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరిక బాగా తగ్గిందని అన్నారు. ఏపీజీయల్ఐ సమస్యలను త్వరితంగా పరిష్కరించాలని జిల్లా కార్యదర్శి సూర్య నారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బాల భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి పి.సుబ్రహ్మణ్యం, కోశాధికారి కట్టా రవిబాబు, సహకార్యదర్శులు శ్రావణి, చంద్రు, రాయప్ప, శ్రీనివాసరావు, గోపాలరావు, కట్టా విజయ్, శంకర్, అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.

యాగంలో పాల్గొన్న ఎంఎల్ఎ

దత్తాత్రేయ క్షేత్రం సందర్శన

ప్రజాశక్తి - వీరులపాడు :

జుజ్జూరు గ్రామం శ్రీ యజ్ఞ దత్తాత్రేయ క్షేత్రంలో జరిగిన ఆప్తవాజపేయ, బృహస్పతి సవ యాగాల్లో ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య ఆదివారం పాల్గొన్నారు. అనంతరం ఆమె దత్తాత్రేయ క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాంతీయ అభిమానంతో యాజుల కుటుంబ సభ్యులు ఈ ప్రాంతం సుభిక్షంగా ఉండాలని ఈ కార్యక్రమాలు చేపట్టడం సంతోషకరమన్నారు. యాగాల్లో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు స్థానిక నేతలు, గ్రామస్తులతో కలిసి పాల్గొన్నారు. ఈ యాగం చేస్తున్న కుటుంబాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం నిర్వాహకులు మద్దూరి పుల్లయ్య యాజులు పైడిమర్రి జగన్ మోహన్ రావు కాటా రాంబాబు తమ్మిశెట్టి వీరబాబు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని మల్కాపురం గ్రామానికి చెందిన ఇమ్మడి పవన్ మహేష్ అనే జనసైనికుడు ఇటీవల మతి చెందాడు. విషయం తెలుసుకున్న ఉమ్మడి కృష్ణా జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి ఈమని కిషోర్ కుమార్ చేతుల మీదుగా రూ.23 వేల ఆర్థిక సాయం బాధిత కుటుంబానికి ఆదివారం అందజేశారు. కుటుంబాన్ని పరామర్శించారు.

కొండ ప్రాంతాల్లో జాగ్రత్తలు తీసుకోవాలి

ఎంఎల్ఎ సుజనా చౌదరి

ప్రజాశక్తి - భవానీపురం :

వర్షాలు కురుస్తున్న సందర్భంలో లోతట్టు ప్రాంతాలతో పాటు, కొండ ప్రాంతాల్లోనూ తగు జాగ్రత్తలు తీసుకుని ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని విజయవాడ పశ్చిమ ఎంఎల్ఎ సుజనా చౌదరి ఆదివారం ఓ ప్రకటనలో అధికారులకు తగు ఆదేశాలు ఇచ్చారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం పరిధిలో నివసించే ప్రజలకు వానలు పడుతున్న సందర్భంలో తలెత్తే ఏ సమస్య అయినా పరిష్కరించేందుకు వీలుగా చర్యలు చేపట్టాలని రెవెన్యూ, కార్పొరేషన్, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. కొండ ప్రాంతాల్లో ఎక్కడైనా కొండ రాళ్లు పడే అవకాశం ఉందా, గతంలో వచ్చిన సమస్యలు దృష్టిలో ఉంచుకుని ముందస్తుగా తగు చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయంతో అధికారులు పనిచేయాలని ప్రజలకు ఏ సమస్య రాకుం డా చూసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు.

మంగల్‌దీప్ నూతన ప్రచారం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రీమియర్ అగర్ బత్తి బ్రాండ్ ఐటిసి మంగల్‌దీప్ తమ కొత్త, 'దిల్ సే కరో బాత్, భగవాన్ కే సాథ్' పేరుతో ప్రచార కార్యక్రమం ప్రారంభించినట్లు సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ గౌరవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విలక్షణమైన ప్రచారం భగవంతునితో తమకు గల దైవిక సంబంధాన్ని సంబరం చేస్తుందని ప్రచారం విడుదల గురించి ఐటీసీ మ్యాచెస్, అగరబత్తి బిజినెస్ (ఎంఎబీ) చీఫ్ ఎగ్జిక్యూటివ్ గౌరవ్ తయాల్ అన్నారు. తమ సంస్థ నూతన ఉత్పత్తులను పరిచయం చేస్తున్నామని తెలిపారు. ఈ కాంపైన్‌ను ప్రతి ఒక్కరికీ ఉపయోగపడేలా ఓగిల్వి ఇండియా ద్వారా చిత్రీకరించబడిన కొత్త యాడ్‌ను ఐటిసి మంగల్‌దీప్ విడుదల చేసిందన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - మచిలీపట్నంరూరల్ :

మచిలీ పట్నం మండలం పోతేపల్లి పంచాయతీకి చెందిన పుప్పాల గణేష్ గతంలో ట్రాక్టర్ యాక్సిడెంట్‌లో మృతి చెందాడు.బాధిత కుటుంబానికి మచిలీపట్నం జనసేన పార్టీ పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ మతుని భార్య గీత వాకలమ్మకు లక్ష యాభై వేల రూపాయలు ఆర్థిక సాయం ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పోతేపల్లి జనసైనికులు పాల్గొన్నారు.

సిఎస్ఐ చర్చి నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి - విస్సన్నపేట :

విస్సన్నపేట స్థానిక ఏ కొండూరు రోడ్డులో ఉన్న సిఎస్ఐ చర్చి పునః నిర్మాణానికి టిడిపి నేత ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు అనుమోలు శివ బాజీ ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారు. చర్చి నిర్వాహకులకు రూ.50వేలు టిడిపి సీనియర్ నాయకులు నెక్కళపు వెంకటేశ్వరరావు (బద్రి) చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో తిరువూరు ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కుక్కడపు వెంకట నాగేశ్వరరావు (వైభవ్) నెక్కళపు శ్రీనివాసరావు (డాబా) ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు కంభంపాటి బద్రీనాథ్(బద్రి), తదితరులు పాల్గొన్నారు .

ఎంఎల్ఎ రాజగోపాల్‌కు సన్మానం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట :

ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంఎల్ఎ శ్రీరామ్ రాజగోపాల్‌కి ఆత్మీయ సన్మానం చేశారు. ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అల్లి సత్యనారాయణ, సెక్రటరీ శ్రీనివాసరావు, సంగెపు బుజ్జిబాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మండల సమైక్య కార్యాలయం ఎక్కడో..!

ప్రజాశక్తి - వీరులపాడు :

మండల సమైక్య వెలుగు కార్యాలయం అడ్రస్ ఎక్కడో తెలిక మండలవ్యాప్తంగా ఉన్న గ్రూపు సభ్యులు అయోమయానికి గురవుతున్నారు.

మండలంలోని పలు గ్రామాల్లో 40 గ్రామ సంఘాలున్నాయి. మండల వ్యాప్తంగా 1,278 గ్రూపులున్నాయి. ఒక గ్రూప్‌కు పది మంది సభ్యులు ఉన్నారు. 12,780 సభ్యులు ఉన్న మండల సమైక్య కార్యాలయం అడ్రస్ ఎక్కడో ఉన్నది తెలిక నానా అవస్థలు పడుతున్నారు. మండల వ్యాప్తంగా గ్రూప్ సభ్యుల సమావేశాలు నిర్వహించుకుంటూ ఉంటారు. గ్రూప్ సభ్యులను, కార్యాలయ సిబ్బందినీ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పర్యవేక్షిస్తుంటారు. సమీక్షలు నిర్వహిస్తున్నారు. మండలం కార్యాలయాల మార్పు కారణంగా అన్ని కార్యాలయాలు జుజ్జూరులో కొనసాగుతున్నాయి. మండల సమైక్య కార్యాలయం జుజ్జూరులో ఏర్పాటు చేశారు. అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ వారు ఎక్కడ ఉంటారు అడ్రస్ తెలియకపోవడంతో నానా అవస్థలు పడుతున్నారు. ఎవరైనా ఎపిఎం ఎక్కడ అని అడిగితే వీరులపాడులో కార్యాలయంలో ఉన్నారని చెప్తారు. గ్రూప్ సభ్యులు ఎపిఎంను కలుద్దామని వీరులపాడు వెళ్తే అక్కడ ఉండరు. అక్కడ నుండి గ్రూప్ సభ్యులు ఎక్కడని అడిగితే జుజ్జూరు గ్రామంలో ఉన్నామని చెబుతారు. వీరులపాడు నుండి జుజ్జూరు గ్రామం వస్తే అక్కడ కార్యాలయంలో లేకపోవడంతో ఏం చేయాలో తెలిక తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటికైనా మండల ప్రజలకు మండల సమైక్య వెలుగు కార్యాలయం ఎక్కడుందో అడ్రస్ తెలియజేయాలని గ్రూపుల సభ్యులు కోరుతున్నారు.

వర్షం నీటిలో విఎన్ పురం

● రోడ్లపైనే నిలిచిన నీరు ● స్థానికులు తీవ్ర ఇబ్బందులు

ప్రజాశక్తి-గన్నవరం : నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు విఎన్ పురం నీటిలో నానుతోంది. ఆదివారం కురిసిన వర్షంతో ఇళ్లకు నీరు పట్టింది. రోడ్లపై నీరు చేరింది. ఎటు చూసిన మురుగు ముంచేత్తింది. ఎంపిపి స్కూలులో నీరు చేరడంతో పిల్లలు వెళ్లడానికి ఇబ్బందులు పడాల్సి వస్తుంది. మురికి నీటిలో నడిస్తే చర్మ వ్యాధులు వస్తాయని తల్లిదండ్రులు భయపడుతున్నారు. ఈ కాలనీలో జనాభా రెండు వేలు ఉన్నారు. ఆరు ప్రధానమైన రోడ్లు ఉండగా అంతర్గత రోడ్లు 80 ఉన్నాయి. వాటిని పూర్తి స్థాయిలో అభివద్ధి చేయకపోవడంతో నీరు నిలిచి నడవటానికి వీల్లేని దుస్థితి నెలకొంది. రోడ్ల పక్కనే ఉన్న కాల్వలోనూ, ఖాళీ స్థలాల్లోనూ నీరు నిలిచింది. దోమలకు నిలయంగా మారుతోందని చెబుతున్నారు. నీరు పోయేందుకు మార్గం లేకపోవడ తో నివాశితులు నానా అగచాట్లు పడుతున్నారు. బురదమయంగా మారిన రోడ్లపై నడవలేకపోతున్నా మని మహిళలు వాపోతున్నారు. ఖాళీ స్థలాల్లో దట్టంగా మొలిచిన పిచ్చి మొక్కలతో పాటు నీరు చేరడంతో పాముల సంచారం ఎక్కువైందని తెలిపార. రాత్రిళ్ల రోడ్లపైకి రావాలంటే ఆలోచిస్తున్నారు. పాములు కరిస్తే చావడం తప్ప వేరొకటి లేదంటున్నారు. పంపుల్లో నీరు కలుషితమవడంతో డయేరియా వ్యాధులు వస్తాయని అంటున్నారు. దళితుల ఇళ్ల చుట్టూ మురుగు పెద్ద ఎత్తున నిలిచింది. దీనికి తోడు జనాలు చెత్తపోగులు వేయడంతో కుళ్లిపోయి దుర్వాసన వస్తుంది. కాలనీలో ఎక్కడ చూసి నా మురుగే కనిపిస్తుంది. ఎంపిపి స్కూలు చుట్టూ నీరు నిలిచింది. ఈ పరిస్థితుల్లో నీటి క్లోరినేషన్ తోపాటు మురుగు నీరు బ యటకు పోవడానికి అధికారులు చర్యలు చేపట్టాలి. ఆపనులు చేయాలంటే డబ్బులు కావాలి. పంచాయతీలో నిధులు లేకపోవడంతో పనులు చేయడానికి ఆలస్యం అవుతుంది. సిమెంట్ రోడ్లు వేసినా డ్రైయిన్లు కట్టక పోవడంతో కాలనీలో ఎటు చూసినా మురుగు సమస్య కనిపిస్తుంది. ఈ కాలనీలో ఉంటున్న వారంతా పేదలే. మండల స్థాయి అధికారులైన స్పందించి రోడ్లు బాగు చేయడంతో పాటు మురుగు సమస్య నిర్మూలనకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

నీట మునిగిన ఇళ్లు

మురుగు చూపుతున్న వ్యక్తి

సీజనల్ వ్యాధులు సోకకుండా అప్రమత్తంగా ఉండాలి : డాక్టర్ అనూష

ప్రజాశక్తి - మంగళగిరి : వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంగళగిరి గణపతి నగర్లోని ఇందిరానగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పి.అనూష సూచించారు. వర్షాకాలంలో ప్రజలు సీజనల్ వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉన్న నేపథ్యంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. సీజన్ మారినప్పుడల్లా క్రిములు కూడా మారుతాయన్నారు. వర్షాకాలంలో నీరు నిలిచిపోవడం, నీరు కలుషితం అవడం జరుగుతాయన్నారు. దీంతో నీటి నిల్వలు వలన దోమలు వృద్ధి చెంది మలేరియా, డెంగీ వ్యాధులు, నీటి కలుషితం వల్ల కామెర్లు, వాంతులు, విరోచనాలు, టైఫాయిడ్ వంటి వ్యాధులు సోకే ప్రమాదం ఉందని చెప్పారు. చల్లగాలి తగిలినప్పుడు దగ్గు, జలుబు, గొంతులో ఇన్ఫెక్షన్, జ్వరంతో పాటు శరీరంలో కఫం తొందరగా బయటికి రాదని, కఫం లోపల ఉండటం వలన త్వరగా ఇన్ఫెక్షన్ చేరుతుందని తెలిపారు. చిన్నపిల్లలు, వృద్ధుల్లో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటుందని, జ్వరాలు ఎక్కువగా సోకే ప్రమాదం ఉందని అన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలని, కాచి చల్లార్చిన నీరు తాగాలని, బయట ఆహారానికి దూరంగా ఉండి, ఇంట్లో తయారుచేసిన ఆహారాన్ని తీసుకోవాలని, చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, జంక్ ఫుడ్కు దూరంగా ఉండాలని, రోగ నిరోధక శక్తి పెరగడానికి సి విటమిన్ ఉన్న పండ్లు తీసుకోవాలని సూచించారు.

పెండింగ్ జీవోలు విడుదల చేయాలి

● మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్రకార్యదర్శి ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి-గుంటూరు : మున్సిపల్ కార్మికులు 16 రోజుల సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలకు సంబంధించిన పెండింగ్ జీవోలు వెంటనే జారీ చేయాలని, ఇంజినీరింగ్ కార్మికుల జీతాల పెంపుదలకు 9 మంది అధికారులతో నియమించిన కమిటి నివేదికను ఆమోదించి జీతాలు పెంచాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమ మహేశ్వరరావు కోరారు. గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ వెహికల్షెడ్ విభాగం కమిటి విస్తృత సమావేశం బ్రాడీపేటలోని సిఐటియు కార్యాలయంలో కమిటీ ప్రధాన కార్యదర్శి వై.ప్రభుదాసు అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఉమామ హేశ్వరరావు మాట్లాడుతూ 2023 డిసెంబర్లో 16 రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు సిఐ టియు అనుబంధ మున్సిపల్ కార్మిక సంఘం నాయకత్వంలో సమ్మె చేసి కొన్ని హక్కులు సాధించు కున్నారని తెలిపారు. పారిశుధ్య కార్మికులతోపాటు చెత్త తరలించే వాహనాల డ్రైవర్లు, క్లీనర్లు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజి కార్మికులకు కూడా హెల్త్ అలవెన్స్ ఇవ్వాలని సిఐటియు అనుబంధ మున్సిపల్ కార్మిక సంఘం ప్రభుత్వాన్ని కోరుతూ వచ్చిందని, ఎన్నికలకు ముందు సమ్మె చేయటంతో డ్రైవర్లు, క్లీనర్లు, యుజిడి కార్మికులకు జీతాలు పెంచారని అన్నారు. సమ్మె సందర్భంగా మంత్రులు, అధికారులతో జరిగిన చర్చల్లో సిఐటియు కృషి ఫలితంగా ఇంజినీరింగ్ కార్మికులకు జీతాల పెంపుదలకు సంబంధించి 9 మందితో కమిటి వేశారని, ఆ కమిటీకి తాము అనేక అనే ప్రతిపాదనలు అందించామని తెలిపారు. కమిటీ ప్రభుత్వానికి అందించిన నివేదికలో కొన్ని లోపాలు ఉన్నాయన్నారు. అయితే కమిటీ నివేదిక రాష్ట్ర ఆర్థిక శాఖ వద్దే పెండింగ్లో ఉందని, వెంటనే నివేదిక ఆమోదించి, ఇంజినీరింగ్ కార్మికుల జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. 'క్లీన్ ఎన్విరాన్మెంట్ కార్మికులకు' సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలకు సంబంధించి పెండింగ్ జీవోలు విడుదల చేయాలన్నారు. సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజి, ది గుంటూరు జిల్లా మున్సిపల్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు, నగర అధ్యక్షులు పి.శ్రీనివాస రావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు డి.లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి బి.లక్ష్మణరావు, నగర (తూర్పు) కమిటి ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు, నగర (పశ్చిమ) కమిటి అధ్యక్షులు బి.సత్యనారాయణ, వెహికల్ షెడ్ కమిటి సభ్యులు జి.శ్రీనివాసరావు, కె.మరియదాసు, జశ్వంత్, రెహమాన్, సిహెచ్ బాలప్రసాద్, ప్రకాష్, శ్రీనివాస నాయక్, ప్రభు, రామకృష్ణ, నరేంద్ర, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

'స్వచ్ఛ సుందర చల్లపల్లి' ఓ విప్లవం : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-చల్లపల్లి : స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమం సాంఘీక విప్లవం అని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఆదివారం స్వచ్ఛ సుందర చల్లపల్లి 3,176వ రోజు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బుద్ధప్రసాద్ విచ్చేసి ప్రసంగించారు. మహెూన్నత సేవా దక్పథంతో పదకొండు సంవత్సరాల నుంచి ప్రతి రోజు తెల్లవారుజామున గ్రామ పరిశుభ్రత, సుందరీకరణకు స్వచ్ఛందంగా శ్రమిస్తున్న స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యకర్తలు స్ఫూర్తిప్రదాతలుగా నిలుస్తున్నారన్నారు. ప్రభుత్వపరంగా సంపూర్ణ ప్రోత్సాహం, సహకారం అందిస్తామని బుద్ధప్రసాద్ స్పష్టం చేశారు. పదకొండు సంవత్సరాల నుండినిర్వహిస్తున్న ఈ కార్యక్రమం రాష్ట్రానికే స్ఫూర్తినిచ్చిందన్నారు.గత టీడీపీ ప్రభుత్వంలో స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమంలో భాగంగా నూరుశాతం మరుగుదొడ్లు నిర్మించి ఓడీఎఫ్ ప్లస్ గ్రామంగా గుర్తింపు తెచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా హిందూ స్మశాన వాటిక అభివద్ధికి విశ్రాంత పీఈటీ దాసరి రామ్మోహనరావు అందించిన రూ.5లక్షలు విరాళాన్ని బుద్ధప్రసాద్ కాంట్రాక్టరుకు అందచేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి, ఉప సర్పంచ్ ముమ్మనేని రాజకుమార్ (నాని), డాక్టర్ దాసరి వరుణ్ దంపతులు, దాసరి చిన్నాజీ దంపతులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - గుడివాడ : కుదరవల్లి గ్రామంలోని కాలేజీ విద్యార్ధులకు బస్సు లేక నానా ఇబ్బందులు పడుతున్నామని కళాశాల విద్యార్థులు ఆదివారం మాజీ సర్పంచ్, టీడీపీ పార్టీ అధ్యక్షుడు మసిమ్ముకు వేణుగోపాలరావుని ఆయన నివాసంలో కలసి విన్నవించుకున్నారు. కాలేజీ విద్యార్థులు బస్ కుదరవల్లి గ్రామం లోపలకు బస్సు రాకపోవడంతో తాము 2.కిలోమీటర్లు నడవాల్సివస్తుందని, సాయంత్రం బస్సు వచ్చే సరికి రాత్రి 7 గంటలు అవుతుందనీ చీకటిలో గ్రామంలోకి 2 కిలోమీటర్లు నడుచుకుంటూ వచ్చే తమ ఇబ్బందులను విన్నవించుకున్నారు.

మాట్లాడుతున్న శ్రీధర్

బదిలీల్లోనూ ఆన్లైన్ విధానం చేపట్టాలి

ప్రజాశక్తి-గన్నవరం : ఉద్యోగుల బదిలీల్లో ఆన్లైన్ విధానం పెట్టాలని ఎన్జీవో సంఘం స్టేట్ నాయకులు శ్రీధర్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం గన్నవరంలో ఎన్జీవో హెూం లో స్టేట్ ఆడిట్ ఎన్జీవో సంఘ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రధానంగా స్టేట్ ఆడిట్ డిపార్ట్మెంట్ లోని ఎన్జీవోల సమస్యలపై చర్చించారు. శ్రీధర్ మాట్లాడుతూ.. ప్రధానంగా రెవెన్యూ డివిజనల్ స్థాయిలో ఆఫీసు లేకపోవడం జిల్లాలో ఒకే ఆఫీసుగా ఉండటం వలన జిల్లాల్లో పనిచేసే ఆడిట్ ఉద్యోగులందరూ కూడా బదిలీల్లో వేరే జిల్లాలకు వెళ్లే సమస్య ఉత్పన్నం అవుతుందనీ, కాబట్టి రెవెన్యూ డివిజనల్ స్థాయిలో ఆఫీసులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇంకా ప్రమోషన్లు 23 సంవత్సరాల అయినా సీనియర్ ఆడిటర్లకు రాకపోవడం అనేది ప్రధాన సమస్యగా ఉందనీ, దీనికి కూడా అప్పుడు మద్రాస్ ప్రభుత్వం లో ఏర్పడిన కేడర్ స్ట్రెంత్ అంతే ఇంకా అలాగే ఉండటం కూడా ఆఫీసర్ స్థాయిలో వెరిఫికేషన్ సరిగా లేకుండా ఉండే నష్టం కూడా ఉందన్నారు. దీన్ని కూడా పరిశీలించి కొన్ని అదనపు పోస్టులు మంజూరు చేస్తే ఆడిట్లో వెరిఫికేషన్ కూడా కొంచెం మెరుగవుతుందన్నారు. కొన్ని పోస్టులు రావటం వలన ప్రమోషన్ ఛానల్ కూడా కొంచెం పెరుగుతుందనీ, అదేవిధంగా బదిలీలలో కూడా ఆన్లైన్ కౌన్సిలింగ్ విధానాన్ని ప్రవేశపెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

లయన్స్ క్లబ్ నూతన సభ్యుల ప్రమాణ స్వీకారం

గన్నవరంలో...

చల్లపల్లిలో...

ప్రజాశక్తి-గన్నవరం : మండలంలోని కేసరపల్లి అమ్మ వయో వద్ధాశ్రమంలో ఆదివారం లయన్స్ క్లబ్ ఆఫ్ గన్నవరం శాఖ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. నూతన అధ్యక్షులుగా దండమూడి శ్రీనివాసరావు, కార్యదర్శిగా శ్రీరామ్ శ్రీనివాస్, కోశాధికారిగా చెరుకూరి షీలా భాద్యతలను స్వీకరించారు. వీరితో లయన్స్ క్లబ్ పూర్వపు జిల్లా గవర్నర్ మిర్యాల వెంకటేశ్వరావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మిర్యాల మాట్లాడుతూ సమాజాభివద్ధికి లయన్స్ క్లబ్ కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. విద్య, వైద్య పరంగా సేవలు అందిస్తుందడంతో పాటు విపత్తుల సమయంలో ప్రజలకు అండగా నిలుస్తుందని తెలిపారు. లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యులు అయ్యేందుకు యువత కూడా స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ కేబినెట్ ట్రెజరర్ చలసాని ఈశ్వర్, క్లబ్ సభ్యులు మల్పూరు సురేష్, ఎం.ఎల్.ఎస్.ఆర్.కే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చల్లపల్లి : లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 316డి లో లయన్స్ క్లబ్ ఆఫ్ చల్లపల్లి వీఆర్కే నగర్ కు ప్రత్యేక స్థానం ఉందని లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఏరియా లీడర్ లయన్ డాక్టర్ అంబటి సుధాకర్ రెడ్డి అన్నారు. చల్లపల్లి లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవం ఆదివారం మధ్యాహ్నం స్థానిక లయన్స్ మల్టీపర్పస్ సర్వీస్ సెంటరులో జరిగింది. నూతన అధ్యక్షునిగా రాయపాటి రాధాకష్ణ, కార్యదర్శిగా కస్తూరి వెంకట వరప్రసాద్, కోశాధికారిగా ముమ్మనేని నానిలు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మల్టిపుల్ కౌన్సిల్ చైర్ పర్సన్ దామెర్ల శ్రీశాంతి, ఫస్ట్ వైస్ గవర్నర్ వివిపిఎస్.ఆంజనేయులు, పీఎంజేఎఫ్ ఎం.ఉపేంద్ర, జీఏటీ వైస్ చైర్మన్ సిహెచ్.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ విద్యార్థిని బత్తుల మహితకు రూ.5వేలు, అగ్నిప్రమాద బాధితు రాలికి చిప్స్, సిమెంటు క్లబ్ తరపున సాయమందించారు. విద్యుత్ శాఖ ఏడీఈ రాయపాటి శ్రీనివాస్, విశ్రాంత ఎమ్యీవో వేమూరి మురళీకష్ణ, కార్యదర్శి పివి. మాధవేంద్రరావు, సురేంద్ర మాస్టారు లయన్స్ క్లబ్ లో నూతన సభ్యులుగా చేరారు.

ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయం : మంత్రి కొలుసు

ఇక్బాల్‌కు బహుమతి అందజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రాష్ట్ర అభివృద్ధిలో ఎంతో అమూల్యమైన సేవలందిస్తున్న ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా చంద్రబాబు పాలన ఉందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లా ఏపీ ఎన్జీవో సంఘం ప్రధాన కార్యదర్శిగా మూడు దశాబ్దాల పాటు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన వ్యవసాయ శాఖ సూపరిండెంట్‌గా రిటైర్మెంట్ తీసుకున్న ఎం.డి.ఇక్బాల్ పదవి విరమణ కార్యక్రమం జిల్లా సంఘ నేత ఎ.విద్యా సాగర్ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని శేషసాయి కళ్యాణ మండపంలో జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో సానుకూలంగా ఉన్నారన్నారు. సమస్యలు ఏర్పడినప్పుడు ఎన్నో ప్రభుత్వాలతో ఏపీ ఎన్జీవో సంఘం నిర్వహించిన ఉద్యమాలు ప్రశంసనీయమన్నారు. తూర్పు ఎంఎల్ఎ గద్దె రామమోహన్ మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా ఎన్జీవో సంఘం ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించిన ఎమ్‌డి ఇక్బాల్ చాలా కార్య దక్షత కలిగిన నాయకుడన్నారు. సెంట్రల్ ఎంఎల్ఎ బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగులు కూడా ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకాన్ని, ఆశలను నెరవేరేలా చంద్రబాబు నాయుడు పాలన ఉంటుందన్నారు. ఏపీ ఎన్జీవో సంఘం మాజీ నాయకులు, శాసనమండలి మాజీ సభ్యులు పరుకూరి అశోక్ బాబు మాట్లాడుతూ ఒక మాజీ ఉద్యోగ నాయకుడిగా ఉద్యోగుల సమస్యలు తనకు తెలిసినంతగా మరెవ్వరికి తెలియదన్నారు. ఎన్టీఆర్ జిల్లా ఎన్జీవో సంఘం అధ్యక్షులు ఎ. విద్యాసాగర్ మాట్లాడుతూ పదవి విరమణ పొందిన ఎం.డి.ఇక్బాల్‌తో కలిసి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రెండున్నర దశాబ్దాలకు పైగా వివిధ పోరాటాలలో కలిసి పనిచేయటం గొప్ప విషయమన్నారు. అనంతరం అతిథులు ఇక్బాల్ దంపతులను ఘనంగా పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎపి ఎన్‌జిఒ రాష్ట్ర సంఘ సహాధ్యక్షుడు దస్తగిరి రెడ్డి, ఎన్జీవో సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.వి.రమణ, సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎంసీదాస్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ హరికృష్ణ, ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పి.రమేష్, గవర్నమెంట్ హాస్పిటల్ సూపరింటెండెంట్ వెంకటేష్, సిఐటియు జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు, యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి సుందరయ్య, పిఎఒ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హరినాథ్ బాబు పాల్గొన్నారు.

చెస్ విజేత కేశవన్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడలోని కానూరులో ఆహ్వానం కళ్యాణమండపం వేదికగా జరుగుతున్న స్పార్క్ చెస్ అకాడమీ రెండో ఇంటర్నేషనల్ బిలో 1800 ఫిడే రేటింగ్ ఓపెన్ చెస్ టోర్నమెంట్ -2024 పోటీలు ఆదివారంతో విజయవంతంగా ముగిసాయి అని టోర్నమెంట్ డైరెక్టర్ టి నరేష్ తెలిపారు. స్విస్ లీగ్ పద్ధతిలో మొత్తం 9 రౌండ్లు నిర్వహించామని ఇంటర్నేషనల్ ఆర్బిటాల్, టోర్నమెంట్ చీఫ్ ఆర్బిటర్ అమ్మినేని ఉదయ్ కుమార్ నాయుడు తెలిపారు. మొత్తం ఐదు లక్షల నగదు బహుమతితో విజయవాడలో ఇలాంటి టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని ముఖ్య అతిథి ఎస్‌కె కాసిం, విశిష్ట అతిథి రాజేంద్రప్రసాద్ తెలిపారు. 8.5 పాయింట్లతో ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను తమిళనాడు రాష్ట్రానికి చెందిన క్రీడాకారుడు కేశవన్ జి సాధించి లక్ష రూపాయల నగదు బహుమతిని, ట్రోఫీని అందుకున్నాడు. రెండవ స్థానాన్ని లుకేష్ ఏ, 8.లతో సాధించి 50 వేల నగదు బహుమతి అందుకున్నాడు. మూడో స్థానాన్ని దివిత్ రెడ్డి ఆడుల్ల తెలంగాణ రాష్ట్ర క్రీడాకారుడు సాధించి 30 వేల నగదు బహుమతిని అందుకున్నాడు. విజయవాడకు చెందిన తల్లా నిశ్చల్ 8 పాయింట్లు నాలుగో స్థానాన్ని సాధించి 20వేల నగదు బహుమతి అందుకున్నాడు. ఆంధ్ర చెస్ అసోసియేషన్, కృష్ణా జిల్లా చెస్ అసోసియేషన్ వారి సౌజన్యంతో ధనేకుల ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ కాలేజ్ వారి సహకారంతో విజయవాడ వేదికగా ఇంత పెద్ద టోర్నమెంట్ నిర్వహించగలిగామని టోర్నమెంట్ నిర్వాహకుడు తల్లా నరేష్ తెలిపారు.

బాలబాట పుస్తకాలతో విద్యార్థులు

రంజన్ బాబు జయంతి

ప్రజాశక్తి - విస్సన్నపేట :

మండల కేంద్రమైన విస్సన్న పేటలో కార్డ్స్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థా పకులు రెవరెండ్ డాక్టర్ పుల్లకూర రంజన్ బాబు 77వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమాన్ని ఎన్టీఆర్ (కృష్ణ) ఖమ్మం జిల్లాల డిప్యూటీ డైరెక్టర్ కన్నె బేబీ అధ్యక్షత వహించి కేక్ కట్ చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వీట్లు, చాక్లెట్లు పంచారు. ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ రెవరెండ్ డాక్టర్ పుల్లకూర రంజన్ బాబు దళిత జాతుల వైతాళికుడని, గొప్ప మేధావని, దళిత విద్యార్థుల ప్రోత్సాహకుడని కొనియాడారు. దళితులు అన్ని రంగాల్లో ముందుకు రావాలంటే విద్య ప్రధానమైన ఆయుధమని, విద్యను ప్రోత్సహించేందుకే డాక్టర్ రంజన్‌బాబు బాల బాటలు ఏర్పాటు చేశారని ఆమె అన్నారు. బాలబాట విద్యార్థులకు ప్రోత్సహకంగా గణాంక పుస్తకాలు, వ్రాసే పుస్తకాలు, పెన్నులు ఇవ్వడంతోపాటు కూరగాయల విత్తనాలు కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాలబాట ఏసీఓ చైతన్య కుమారి, డివో అలవాల విజయ, హేమలత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బిపి, షుగర్‌ను నిర్లక్ష్యం చేయొద్దు : సైరాభాను

ప్రజాశక్తి - విజయవాడ :

మారిన జీవన విధానం, ఆహారపు అలవాట్లలో చోటు చేసుకుంటున్న మార్పుల కారణంగా బి.పి, షుగర్ వ్యాధులు విస్తరణ రోజురోజుకు పెరిగిపోతున్నాయని, వీటిని ఏమాత్రం అలసత్వం చేయరాదని సింగ్‌నగర్‌కు చెందిన ఫ్యామిటీ హాస్పిటల్ చీఫ్, ప్రముఖ డయాబెటాలజిస్ట్ డాక్టర్ సైరాభాను పేర్కొన్నారు. అజిత్‌సింగ్‌నగర్ ఎంబి స్టేడియం వద్ద, నందమూరి నగర్ గేటెడ్ కమ్యూనిటీ బొమ్మరిల్లు అపార్టుమెంట్స్‌లో వేర్వేరుగా రెండు ఉచిత వైద్యశిబిరాలను ఆదివారం నిర్వహించారు. 186 మంది స్థానికులు, మరో 219 మంది ఎంబి స్టేడియం వద్ద కాలనీ వాసులకు ఉచిత వైద్యం అందించారు. వివిధ రకాల రక్త పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సైరా భాను మాట్లాడుతూ... ఉచిత వైద్యశిబిరాలకు విశేష స్పందన వచ్చిందన్నారు. వందల మంది విచ్చేసి, వివిధ రకాల టెస్ట్‌లు చేయించుకోవడంతో పాటు వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశామన్నారు. తరచూ తాము నిర్వహిస్తున్నట్లు వైద్యశిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. రక్తపోటు, మధుమేహ వ్యాధులను నిర్లక్ష్యం చేస్తే అవి గుండె, మెదడు, రక్తనాళాలు, కిడ్నీలు, కళ్లపై తీవ్రమైన దుష్ప్రభావం చూపిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ గౌరవాధ్యక్షులు వావిలాల రజనీకాంత్‌శర్మ , పలువురు డాక్టర్లు పాల్గొన్నారు.

రోజుల తరబడి నీళ్లు రాక ఇబ్బందులు

ఖాళీ బిందెలు చూపుతున్న స్థానిక మహిళలు

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట స్థానిక కొత్తపేట ఏరియాలో గత కొన్ని రోజులుగా రోజువారి వచ్చే కుళాయి పంపులు రాక ప్రజలు కాలకృత్యాలు తీర్చుకోడానికి కూడా ఇబ్బంది పడుతున్నారని మహిళా సంఘం మండల కార్యదర్శి ధనలక్ష్మి అన్నారు. కొత్తపేట ఏరియాలో రోజువారి రావలసిన పంపులు ఆగిపోవడం వల్ల కనీసం కొట్టుడు పంపు కూడా లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. వెంటనే పంచాయతీ అధికారులు స్పందించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి విస్సంపల్లి నాగరాజు మహిళా సంఘం అధ్యక్షులు వినుకొండ రంగరాణి షేక్ ముని శెట్టి శ్రావణి హసీనా తదితర మహిళలు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం

ప్రజాశక్తి - తిరువూరు : లయన్స్ క్లబ్ ఆఫ్ తిరువూరు నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఆదివారం స్థానిక కళ్యాణ మండపంలో జరిగింది. పాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ లింగం శివ శంకర్, నివృతరావు సమక్షంలో అధ్యక్షులుగా పసుమర్తి వెంకటేశ్వరరావు, ప్రధానకార్య దర్శిగా, నాగుబండి శ్యామసుందరరావు, కోశాధికారిగా, చింతల వెంకటరెడ్డితో పాటు కమిటీ సభ్యులు మరి కొంతమందితో స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా రానున్నరోజుల్లో రిలీవింగ్ అంగర్, డయాబెటిక్, చైల్డ్ క్యాన్సర్ క్యాంపులు, పర్యా వరణ పరిరక్షణకు మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు చేసి సమాజానికి ఉపయోగపడాలని నూతన కమిటీ నిర్ణయించింది. అనంతరం కేన్సర్ వ్యాధితో బాధపడుతున్న రోగికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అగ్ర నేతలు గద్దె శేషగిరి, దారా కృష్ణారావు, సంకురాత్రి జనార్ధనరావు, కంచర్ల ముత్య ప్రసాద్, కొమ్మినేని రాజేష్ ఖన్నా, అడుసుమల్లి సుబ్రహ్మణ్యేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - విజయవాడ :

విద్యుత్ షాక్‌కు గురైన ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలోని కృష్ణలంక గౌతమినగర్ 4వ లైన్‌లో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గౌతమినగర్ 4వ లైన్‌లో నివాసముంటున్న మాదంశెట్టి శివకుమార్ (58) విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. తన ఇంటి వద్ద ఎ.సి రిపేరు చేయించే సమయంలో అల్యూమినియం నిచ్చెనకు విద్యుత్ లైన్ వైర్లు తగలడంతో కరెంట్ షాక్ తగిలి శివకుమార్ రెండు అర చేతులు కాలిపోయాయి. ఇంతలో చుట్టుపక్కల వారు 108కు ఫోన్ చేయగా, వారు వచ్చి చూసి శివకుమార్ మృతి చెందినట్లు తెలిపారు. దీంతో మృతుడు శివకుమార్ మేనల్లుడు కె.కిరణ్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కృష్ణలంక పోలీసులు అనుమానాస్పద కేసు కింద నమోదు చేసి విచారిస్తున్నారు. ఇదే ఘటనలో ఎసి మెకానిక్ వెంట వచ్చిన ముని అనే అతను కూడా విద్యుత్ షాక్‌కు గురై, తృటిలో ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడినట్లు పోలీసులు తెలిపారు.

పాలసీలో కొత్త ఆప్షన్లు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : అత్యధికంగా అమ్ముడవుతున్న ఐసీఐసీఐ ప్రూ ఐప్రొటెక్ట్ స్మార్ట్ పాలసీలో 'లైఫ్ కంటిన్యుటీ' ఆప్షన్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు సంస్థ ఇంఛార్జి కె.రాజారాం ఒక ప్రకటనలో తెలిపారు. క్లెయిమ్ మొత్తాన్ని పాలసీదారు కుటుంబం నెలవారీ ఆదాయం రూపంలో పొందేందుకు ఇది ఉపయోగపడు తుందన్నారు. ఒక్కసారిగా పెద్ద మొత్తం వస్తే దాన్ని ఎలా నిర్వహించుకోవాలనేది అంతగా తెలియని కుటుంబాల కోసం ఇది ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అదనంగా నామమాత్రపు ప్రీమియంతో ఐప్రొటెక్ట్ స్మార్ట్ అనేది క్రిటికల్ ఇల్‌నెస్ ప్రయోజనాలను కల్పిస్తుందన్నారు. క్యాన్సర్, కిడ్నీలు దెబ్బ తినడం, ల్యుకేమియా, పార్కిన్సన్స్ మొదలైన 34 రకాల సమస్యలకు ఇది కవరేజి ఇస్తుందని తెలిపారు. రుగ్మత నిర్ధారణ అయినంతనే క్రిటికల్ ఇల్‌నెస్ రైడర్ కింద క్లెయిమ్ మొత్తం చెల్లించబడుతుందని, దీనితో వైద్య చికిత్సకు అవసర మయ్యే నిధులు సత్వరం అందుబాటులో ఉంటాయని తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.